

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 05-05-2026 | సంపుటి - 27 | సంచిక -343 | రూ : 4 | పేజీలు: 8




# విద్యుత్ కొనుగోళ్లపై సీబీఐ విచారణ

- భద్రాద్రి, యాదాద్రి ప్రాజెక్టులపై కూడా..భూముల ధరల సవరణకు ఆమోదం
- ప్రతి గింజా కొంటాం..రైతులు ఆందోళన పడొద్దు
- ఎన్‌డీడీబీతో మదర్‌డెయిరీ ఎంఓయూ..19 సబ్‌స్టేషన్ల వద్ద సోలార్‌ప్లాంట్లు
- ప్రభుత్వ సంస్థల పన్నులు, జలమండలి నిధుల క్లియరెన్స్ కోసం ఓటీఎస్
- సీఎం అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయాలు : వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి

2లో

## కేరళ కాంగ్రెస్ విజయం
# రేవంత్ రెడ్డి భావోద్వేగ ట్వీట్

- తన ప్రచారం సందర్భంగా ప్రజలు ఎంతో అభిమానం చూపించారన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణ, కేరళలు ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి కలిగిన రాష్ట్రాలని వ్యాఖ్య
- కాంగ్రెస్‌ను గెలిపించుకోవడం ద్వారా అద్భుతమైన భవిష్యత్తుకు నాంది పలికారన్న సీఎం

2లో





2లో

# మార్పు కోరిన ఓటరు

- తమిళనాడులో విజయ్ సంచలనం బెంగాల్‌లో కమలం పాగా
- కేరళంలో యూడీఎఫ్..అసోం, పుదుచ్చేరిలో మరోసారి బీజేపీకే అధికారం..

న్యూఢిల్లీ : ఐదు రాష్ట్రాల శాసనసభలకు జరిగిన ఎన్నికల్లో ఓటర్లు విభిన్నమైన తీర్పునిచ్చారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో అధికార మార్పిడిని కోరుకున్న ప్రజలు అసోం, పుదుచ్చేరిలో మాత్రం అధికార పార్టీనే మరోసారి గెలిపించారు. తమిళనాడులో టీవీకే అధినేత విజయ్ విజయబావుటా ఎగరేసి అందరినీ ఆశ్చర్యపరచగా బెంగాల్‌లో పదిహేన్నేండ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు తెర పడింది. కేరళంలో యూడీఎఫ్ అధికారా న్ని హస్తగతం చేసుకుంది. తమిళనాడు శాసనసభలో మొత్తం 234 స్థానాలు ఉండగా టీవీకే 107 చోట్ల విజయం సాధించింది. అధికార డీఎంకే 74 స్థానాల కే పరిమితమైంది. అన్నాడీఎంకే బీజేపీ కూటమి 52

తరువాయి 2లో

## మ్యాపింగ్ ప్రక్రియను
# వేగంగా పూర్తి చేయాలి

- సర్ సన్నద్ధతపై అడిషనల్ సీఈవో వెంకటేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ : ఓటర్ల మ్యాపింగ్ 50 శాతం కంటే తక్కువగా ఉన్న ఆరు జిల్లాల్లో మ్యాపింగ్ ప్రక్రి యను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశించారు. రానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో భాగంగా సోమవా రం హైదరాబాద్ నుంచి ఆయన 50 శాతం కంటే తక్కువగా ఓటర్ల మ్యాపింగ్ ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, నిజామాబాద్, ఖమ్మం జిల్లాలకు చెందిన 28 అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన

తరువాయి 2లో






## రిజిస్ట్రీ చాలా చెత్తగా
# పని చేస్తోంది

- సుప్రీంకోర్టు సీజేఐ సూర్యకాంత్
- ఈడీకి నోటీసులు పంపడంలో వైఫల్యంపై ఆగ్రహం
- నిజ నిర్ధారణ విచారణకు ఆదేశం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయడంలో జరిగిన లోపంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి నోటీసులు పంపకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు రిజిస్ట్రీ పనితీరుపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన.. ఒక కీలకమైన న్యాయ ఆదేశాలు

తరువాయి 2లో



# పీఎం ఇంటర్న్‌షిప్ స్కీం విఫలం

- భారీ లక్ష్యాలతో ప్రారంభమైన పథకం
- గణనీయమైన లోపాలు బహిర్గతం
- కేటాయించిన నిధుల్లో 1.5 శాతమే ఖర్చు
- కేంద్రం తీరుపై మేధావులు, విద్యావేత్తల ఆందోళన
- లక్ష్యాలకు దూరంగా అమలు తీరు
- నిధుల వినియోగం అత్యల్పం

2లో

# రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

- ప్రభుత్వానిది మొద్దు నిద్ర
- కరీంనగర్ దోపిడీ ఘటనపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మంత్రులెక్కడీ బండి సంజరు వైఖరిపై విమర్శ

కరీంనగర్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, నేరాల్లో రాష్ట్రం బీహార్, ఉత్తరప్రదేశ్‌తో పోటీ పడుతోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ షాపులో జరిగిన దోపిడీ, కాల్పుల నేపథ్యంలో సోమవారం ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

తరువాయి 2లో





## ఏపీ ఉత్పత్తులకు 'గ్లోబల్' మెరుగులు
# బాబు సమీక్ష

- ఏపీ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్లుగా నిలపాలన్న సీఎం చంద్రబాబు
- పారిశ్రామిక క్లస్టర్లకు రోడ్డు, రైల్, పోర్టు కనెక్టివిటీ తప్పనిసరి
- రవాణా వ్యయం తగ్గింపు అత్యంత కీలకమని స్పష్టీకరణ
- పరిశ్రమలు, మౌలిక వసతులు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి
- ప్రతి జిల్లాలో మెగా ఇండస్ట్రియల్ పార్క్.. యువతకు ఉపాధి కల్పన

2లో

# పీఎం ఇంటర్న్‌షిప్ స్కీం విఫలం

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎం ఇంటర్న్‌షిప్ పథకం (పీఎంఐఎస్) అమలు తీరు చాలా దారుణంగా ఉంది. అది నిర్దేశించిన లక్ష్యాలను కూడా సాధించలేకపోతోంది. నిధుల వినియోగం అత్యల్పంగా ఉండగటం, అమలులో గణనీయమైన లోపాలు వంటివి పథకం పనితీరుపై ఆందోళనను కలిగిస్తోంది. భారీ బడ్జెట్ కేటాయింపులున్నప్పటికీ.. చాలా తక్కువ నిధులు వినియోగం కావడం, ఇంటర్న్‌షిప్‌లో చేరేవారి సంఖ్య చాలా తక్కువగా ఉండటం ఈ పథకం వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని మేధావులు, విద్యావేత్తలు విశ్లేషిస్తున్నారు. 202425 బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన ఈ పథకం ద్వారా ఐదేండ్లలో ఒక కోటి మంది యువత (విద్యార్థులు, ఉద్యోగార్థులు, పని అనుభవాన్ని కోరుకునేవారు) కు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నెలకు రూ.5000 స్టైపెండ్, రూ.6వేలు ఒకసారి సహాయంగా కూడా ఇవ్వాలని ప్రకటించారు. ప్రధాని మోడీ ఈ పథకాన్ని యువతకు ఉద్యోగ అనుభవం కల్పించే ఒక ముందడుగుగా ప్రచారం చేశారు.

**నిధుల వినియోగం చాలా తక్కువ**

కేంద్రం 202425లో రూ.2000 కేటాయించింది. అయితే అందులో రూ.29.29 కోట్లు (సుమారు 1.5 శాతం) మాత్రమే ఖర్చయ్యాయి. ఇక 202526లో రూ.10,831 కోట్లు కేటాయించగా.. ఈ ఏడాది ఫిబ్రవరి వరకు రూ.87.46 కోట్లు మాత్రమే వినియోగించారు. అంటే ఒక శాతం మాత్రమే ఖర్చు చేశారు. కేటాయింపులు భారీ మొత్తంలో జరుగుతోన్నా.. అందులో చాలా తక్కువగా ఖర్చు చేయడం ఆందోళన కలిగిస్తోంది. ఇది పథకం అమలులో తీవ్ర నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని విశ్లేషకులు చెప్తున్నారు.

**ఇంటర్న్‌షిప్‌లలో భారీ డ్రాపౌట్**

మొదటి దశలో 1.27 లక్షల అవకాశాలను ఆఫర్ చేశారు. కానీ 28 వేల మంది (22 శాతం) మాత్రమే అంగీకారం తెలిపి.. 8,700 (7 శాతం) మంది చేరారు. ఇంటర్న్‌షిప్‌లలో చేరిన వీరిలో 4,705 మంది మధ్యలోనే విడిచిపెట్టి వెళ్లారు. చివరకు 3,995 మంది (3.1 శాతం) మాత్రమే ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేశారు. ఇక రెండో దశలో 1.18 లక్షల అవకాశాలుంటే.. 7300 మంది (6 శాతం) మాత్రమే చేరారు. 2,648 మంది డ్రాపౌట్ కాగా.. 4,652 మంది ఇంటర్న్‌షిప్ కొనసాగింపు లేదా పూర్తి చేశారు. మొత్తంగా చూస్తే 2.45 లక్షల అవాకాశాల్లో దాదాపు పదివేల మంది మాత్రమే ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేశారు.

**లక్ష్యాలకు దూరంగా పథకం**

మొదటి రెండేండ్లలో 30 లక్షల ఇంటర్న్‌షిప్‌లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ ఇప్పటి వరకు 2.45 లక్షల అవకాశాలను మాత్రమే ఇచ్చారు. ఇందులో పూర్తయినవి 0.3 శాతమే కావడం గమనార్హం. అంటే ప్రకటించిన లక్ష్యంతో పోలిస్తే అమలు పది రెట్లు కాదు.. వంద రెట్లు తక్కువ స్థాయిలో ఉంది.

## రిజిస్ట్రీ చాలా చెత్తగా పని చేస్తోంది

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయడంలో జరిగిన లోపంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కి నోటీసులు పంపకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు రిజిస్ట్రీ పనితీరుపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన.. ఒక కీలకమైన న్యాయ ఆదేశాలు అమలు కాలేకపోయిన ఘటనపై నిజనిర్ధారణ విచారణకు ఆదేశించారు. వివరాల్లోకెళ్తే... సుప్రీంకోర్టు ఒక కేసులో ముందుగా ఇచ్చిన ఆదేశంలో ఈడీకి నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేసింది. అయితే రిజిస్ట్రీ తయారు చేసిన ఆఫీస్ రిపోర్ట్‌లో అలాంటి ఆదేశం ఇవ్వలేదని పేర్కొనడం గమనార్హం. ఈ అంశాన్ని విచారించిన బెంచ్‌లో సీజేఐ సూర్యకాంత్ పాటు న్యాయమూర్తి జోరుమాల్యా బాగ్చి ఉన్నారు. రిజిస్ట్రీ ఈ తప్పిదంపై సీజేఐ తీవ్రంగా స్పందిస్తూ.. " రిజిస్ట్రీ చాలా చెత్తగా పని చేస్తోంది. వాళ్లు తమను తాము సూపర్ సీజేఐగా భావిస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో.. రిజిస్ట్రార్ (జ్యుడిషియల్)ను వివరణ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఆదేశం ఎందుకు రికార్డుల్లోకి చేరలేదో, ఎందుకు నోటీసు పంపలేదో వివరించాల్సిందిగా కోరింది. సీజేఐ ఈ ఒక్క ఘటనే కాకుండా.. ఇలాంటి లోపాలు గతంలో కూడా జరిగినట్టు సూచిస్తూ లోతైన విచారణ అవసరమని తెలిపారు. రూ.37వేల కోట్ల పెట్టుబడి మోసం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అయుషి మిట్టల్ ఎలియాస్ అయుషి అగర్వాల్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేసే కీలక వ్యవస్థ అయిన రిజిస్ట్రీలో జరిగిన ఈ లోపం.. న్యాయవ్యవస్థలో అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. సీజేఐ ఆదేశించిన విచారణ తర్వాత ఈ ఘటనకు బాధ్యులెవరో తేలే అవకాశం ఉంది.

## మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి

హైదరాబాద్ : ఓటర్ల మ్యాపింగ్ 50 శాతం కంటే తక్కువగా ఉన్న ఆరు జిల్లాల్లో మ్యాపింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశించారు. రానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో భాగంగా సోమవారం హైదరాబాద్ నుంచి ఆయన 50 శాతం కంటే తక్కువగా ఓటర్ల మ్యాపింగ్ ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి, నిజామాబాద్, ఖమ్మం జిల్లాలకు చెందిన 28 అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎలక్టోరల్ మ్యాపింగ్, డెమోగ్రాఫికల్లీ సిమిలర్ ఎంట్రీల పరిష్కారం, ఫారం 6, 6ఏ, 7, 8 పెండింగ్‌లను సమీక్షించారు. 2025 ఓటర్ల జాబితాలోని అర్హులైన ఓటర్లందరినీ 2002 ఓటర్ల జాబితాతో మ్యాప్ చేయాలని ఆయన ఆదేశించారు. బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలు సేకరించి, మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ల సహాయాన్ని ఉపయోగించుకోవాలనీ, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. చనిపోయిన, బహుళ, మారిన ఓటర్లను గుర్తించి, ఎస్‌ఓపీ ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలనీ, వీవీఐపీ, వీఐపీ ఓటర్లను ఓటర్ల జాబితాలో తగిన విధంగా గుర్తించాలన్నారు. యాక్షన్ ప్లాన్ ప్రకారం మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశించిన రోజువారీ లక్ష్యాలను సాధించాలని ఏఈఆర్వోలను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈవో తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఉత్పత్తులకు 'గ్లోబల్' మెరుగులు బాబు సమీక్ష

ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే స్థానిక ఉత్పత్తులను ప్రపంచ స్థాయి బ్రాండ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్పత్తుల నాణ్యతను పెంచడంతో పాటు, వాటికి ప్రపంచ మార్కెట్ కల్పించేందుకు అవసరమైన పటిష్ఠమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఏపీ సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో 'ప్రొడక్ట్ పర్ఫెక్షన్ క్లస్టర్ల' ఏర్పాటుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఈ క్లస్టర్లు చోదకశక్తులుగా మారాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక క్లస్టర్లకు సమగ్రమైన లాజిస్టిక్స్ కనెక్టివిటీని అందించడం అత్యంత కీలకమని సీఎం నొక్కిచెప్పారు. ఉత్పత్తుల తయారీ కేంద్రాలకు రోడ్డు, రైలు, పోర్టు మార్గాలను అనుసంధానం చేయడం ద్వారా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. రవాణా వ్యయం తగ్గితేనే ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్‌లో పోటీతత్వం పెరుగుతుందని, అంతిమంగా పరిశ్రమలకు, రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. ఈ క్లస్టర్లకు నీరు, విద్యుత్, కోల్డ్ చైన్, వేర్ హౌసింగ్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ మ్యాపింగ్ జరగాలని సూచించారు. సమీక్షలో భాగంగా విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో అభివృద్ధి చేయనున్న పారిశ్రామిక క్లస్టర్లపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వ 'భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన' (భవ్య) పథకం కింద చేపట్టనున్న పారిశ్రామిక, కెమికల్ పార్కుల అభివృద్ధిపై సీఎం అధికారులతో చర్చించారు. 2026-27 నాటికి ఏర్పాటు కానున్న రేర్ ఎర్త్ మినరల్ పార్క్, ఈస్ట్ కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్, కంటైనర్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్‌తో పాటు 175 ఎంఎస్‌ఎంఈ పార్కులను క్లస్టర్ల వారీగా అభివృద్ధి చేసే అంశంపై ప్రణాళికలను పరిశీలించారు. పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు గ్రామీణ ప్రాంతాలకు, రైతులకు కూడా అందాలని సీఎం ఆకాంక్షించారు. పారిశ్రామిక క్లస్టర్లలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను భాగస్వామ్యం చేయడం ద్వారా రైతులు పండించిన పంటలకు మంచి ధర లభించేలా చూడాలన్నారు. 'పరిశ్రమలు మౌలిక సదుపాయాలు పర్యాటకం' అనే త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగాలని నిర్దేశించారు. ప్రతి జిల్లాలో ఒక మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు వాటికి అనుబంధంగా ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయాలని చంద్రబాబు సూచించారు. 'వన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్' కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎంఎస్‌ఎంఈలను ప్రోత్సహించి, ఏపీని అగ్రస్థానంలో నిలపాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా యువతలో నైపుణ్యాభివృద్ధి జరగాలని, ఇందుకోసం యూనివర్సిటీల్లో హైబ్రిడ్ విధానంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచన చేయాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, అటవీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మార్పు కోరిన ఓటరు

న్యూఢిల్లీ : ఐదు రాష్ట్రాల శాసనసభలకు జరిగిన ఎన్నికల్లో ఓటర్లు విభిన్నమైన తీర్పునిచ్చారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో అధికార మార్పిడిని కోరుకున్న ప్రజలు అసోం, పుదుచ్చేరిలో మాత్రం అధికార పార్టీనే మరోసారి గెలిపించారు. తమిళనాడులో టీవీకే అధినేత విజయ్ విజయబావుటా ఎగరేసి అందరినీ ఆశ్చర్యపరచగా బెంగాల్‌లో పదిహేన్నేండ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు తెర పడింది. కేరళంలో యూడీఎఫ్ అధికారాన్ని హస్తగతం చేసుకుంది. తమిళనాడు శాసనసభలో మొత్తం 234 స్థానాలు ఉండగా టీవీకే 107 చోట్ల విజయం సాధించింది. అధికార డీఎంకే 74 స్థానాల కే పరిమితమైంది. అన్నా డీఎంకే బీజేపీ కూటమి 52 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పట్టాలి మక్కల్ కచ్చి (పీఎంకే)కు నలుగు, కాంగ్రెస్‌కు ఐదు స్థానాలు దక్కాయి. సీపీఐ(ఎం), ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్), సీపీఐ, విడుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) రెండేసి స్థానాలు గెలుచుకున్నాయి. పశ్చిమ బెంగాల్ శాసనసభలో 294 స్థానాలు ఉండగా బీజేపీ 206 స్థానాలను గెలుచుకుంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ 81 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్, అమ్ జనతా ఉన్నయన్ పార్టీ (ఏజేయూపీ)కి రెండేసి స్థానాలు వచ్చాయి. సీపీఐ (ఎం), ఆల్ ఇండియా సెక్యులర్ ఫ్రంట్ (ఏఐఎస్ఎఫ్) ఒక్కో స్థానంలో విజయం సాధించాయి. కేరళంలో మొత్తం 140 స్థానాలు ఉండగా కాంగ్రెస్ 63, సీపీఐ (ఎం) 26, ఐయూఎంఎల్ 22, సీపీఐ 8, కేఈసీ 7, ఆర్ఎస్‌పీ 3, బీజేపీ 3 స్థానాలు గెలుచుకున్నాయి. ఇతరులు, స్వతంత్రులు 8 స్థానాల్లో విజయం సాధించారు. అసోంలో బీజేపీ 82 స్థానాలు గెలుచుకొని మరోసారి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ 19 స్థానాలు సాధించింది. బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీఓపీఎఫ్), అసోం గణపరిషత్ చెరో పది స్థానాలు దక్కించుకున్నాయి. ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్), రైజోర్‌దళ్ చెరో రెండు స్థానాలు, తృణమూ ల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. పుదుచ్చేరిలో ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌సీ) 12 స్థానాలలో విజయం సాధించింది. డీఎంకే ఐదు, బీజేపీ నాలుగు స్థానాలు గెలుపొందగా ఇతర పార్టీలు, స్వతంత్రులు 9 సీట్లలో విజయం సాధించారు.

**చరిత్ర సృష్టించిన విజయ్**

తమిళనాడులో సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత జోసఫ్ విజయ్ చంద్రశేఖర్ సంచలనం సృష్టించారు. తమిళ రాజకీయాలలో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. టీవీకేను ఏర్పాటు చేసిన రెండు సంవత్సరాల రెండు నెలల వ్యవధిలోనే ఆయన అధికారాన్ని కైవసం చేసుకున్నారు. తద్వారా యావత్ దేశం దృష్టినీ ఆకర్షించారు. తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో డీఎంకే విజయం సాధిస్తుందని అన్ని ఎగ్జిట్‌పోల్స్ అంచనా వేసినప్పటికీ వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ అప్రతిహత విజయంతో దూసుకుపోయారు. విజయ్ ప్రభావం పెద్దగా ఉండదని, ఆయన కొన్ని ఓట్లు మాత్రమే చీలుస్తారని కొందరు అంచనా వేశారు. హంగ్ ఏర్పడితే ఆయన కింగ్‌మేకర్ అవుతారని మరికొందరు జోస్యం చెప్పారు. అయితే తమిళ ఓటర్లు మాత్రం ఉవ్వెత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి విజరుకు నీరాజనం పలికారు. పార్టీ ఆవిర్భావం తర్వాత తొలి ప్రయత్నంలోనే విజయ్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోవడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది. విజరు చాలా వరకూ సామాన్యులకే పార్టీ టిక్కెట్లు కట్టబెట్టి తన ప్రత్యేకతను చాటుకున్నారు. రాజకీయ వారసత్వానికి భిన్నంగా కింది స్థాయిలో పనిచేసిన కార్యకర్తలకే ప్రాధాన్యత ఇచ్చారు. తన వద్ద మూడు దశాబ్దాలకుపైగా కారు డ్రైవరుగా పనిచేసి, ప్రస్తుతం సహాయకుడిగా కొనసాగుతున్న రాజేంద్రన్ కుమారుడు శబరినాథన్‌ను చెన్నైలోని విరుగంబాక్కం స్థానం నుంచి పోటీకి దింపి గెలిపించారు.

## కేరళ కాంగ్రెస్ విజయం.. రేవంత్ రెడ్డి భావోద్వేగ ట్వీట్

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. తాను కేరళలో ప్రచారం చేసిన ఫొటోలను కూడా పంచుకున్నారు. కేరళలో యూడీఎఫ్ కూటమి అసాధారణ, స్ఫూర్తిదాయకమైన విజయం సాధించిందని పేర్కొన్నారు. ఇందుకు కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. చారిత్రాత్మక విజయానికి ప్రధాన కారకులు అంటూ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, వేణుగోపాల్, దీపాదాస్ మున్షీలకు కూడా అభినందనలు తెలిపారు. తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పుడు ఎంతోమంది యూడీఎఫ్ మద్దతుదారులు, కేరళ ప్రజలు తనపై ఎంతో అభిమానం చూపించారని గుర్తు చేసుకుని రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో ప్రగతిశీల విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి అధికంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా అభివృద్ధిని విశ్వసిస్తాయని పేర్కొన్నారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా దశాబ్ద కాలం పాటు అన్యాయాన్ని ఎదుర్కొని, కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం ద్వారా అద్భుతమైన భవిష్యత్తుకు నాంది పలికాయని అన్నారు. కేరళలో కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం సాధించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రగతిశీల పాలన, ప్రజాస్వామ్య విలువలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఈ తీర్పు ప్రతిబింబిస్తుందని వ్యాఖ్యానించారు. యూడీఎఫ్‌ను కేరళ ప్రజలు ఆదరించడం ఆనందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ అన్నారు.

## రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

కరీంనగర్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, నేరాల్లో రాష్ట్రం బీహార్, ఉత్తరప్రదేశ్‌తో పోటీ పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ షాపులో జరిగిన దోపిడీ, కాల్పుల నేపథ్యంలో సోమవారం ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "ప్రభుత్వం, పోలీసులు ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టడం, సోషల్ మీడియా పోస్టులకు వేధించడంపై చూపే శ్రద్ధ.. ప్రజల భద్రతపై చూపడం లేదు. కరీంనగర్‌లో పట్టపగలు తుపాకులతో వచ్చి దోపిడీ చేయడం అత్యంత దుర్మార్గం. ఘటన జరిగి 32 గంటలైనా నిందితులను పట్టుకోకపోవడం పోలీసు వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం' అని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కరీంనగర్‌ను సేఫ్ సిటీగా మార్చేందుకు 769 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించామని, గంగుల కమలాకర్ చొరవతో వేల సంఖ్యలో కెమెరాలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. నేడు నేరగాళ్లకు పోలీసులంటే భయం లేకుండా పోయిందని, దుండగులు పారిపోయింది పోలీసుల భయంతో కాదనీ.. షాపు సిబ్బంది చనిపోయారని భావించి మాత్రమే' అని అన్నారు.

**బండి సంజయ్ వైఖరిపై ప్రశ్నలు**

'నగల దుకాణంలో నలుగురు సిబ్బందికి తుపాకీ గాయాలైతే, జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల్లో ఒక్కరికైనా బాధితులను చూసే సమయం లేదా? కేంద్ర మంత్రి బండి సంజరుకి శవాల మీద రాజకీయాలు తప్ప ఏమీ తెలియదు. రాష్ట్రంలో దోపిడీ జరిగితే హోంశాఖను, రేవంత్‌రెడ్డిని నిలదీయాల్సింది పోయి బీఆర్ఎస్‌పై పడతారేంటి? రేవంత్‌రెడ్డిపై సంజరుకి అంత ప్రేమ ఎందుకు?' అని కేటీఆర్ ప్రశ్నించారు. పోలీసులు 20 ఏండ్ల నాటి కేసులను తవ్వి తీసి బీఆర్ఎస్ కార్పొరేటర్లను ఇబ్బంది పెడుతున్నారన్నారు. అధికారం శాశ్వతం కాదని, అతిగా వ్యవహరిస్తున్న అధికారులపై తాము అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు కాపాడలేని పోలీస్ వ్యవస్థ ఎందుకు? అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కూర్చోవడం కాదని, శాంతి భద్రతలను కమాండ్ చేయడం నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, దోపిడీ దొంగలను వెంటనే పట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ కొనుగోళ్లపై సీబీఐ విచారణ

హైదరాబాద్ : విద్యుత్ కొనుగోలు, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్రాజెక్టుల్లో జరిగిన అక్రమాలపై విచారణకు సంబంధించిన కమిషన్ నివేదికను సీబీఐకు అప్పగించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేసులో ప్రధానంగా అంతర్రాష్ట్ర అంశాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలుండటం తో నిష్పాక్షిక దర్యాప్తు కోసం సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్టు వివరించింది. జస్టిస్ మదన్ బి.లోకూర్ నేతృత్వంలోని కమిషన్ మొత్తం 114 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందనీ, 2025 జనవరి 4న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆ నివేదికపై తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై అడ్వకేట్ జనరల్ అభిప్రాయం తీసుకోవాలని నిర్ణయించిందని తెలిపింది. ఆ తర్వాతనే సీబీఐకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నామని చెప్పింది. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు విషయాలపై చర్చించింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. రాష్ట్రంలోని భూముల ధరలను సవరించాలనీ, వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చు తగ్గులున్న భూములను క్రమబద్ధీకరించాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రభుత్వ అవసరాల కోసం తీసుకునే భూములకు చెల్లించే పరిహారం విషయంలో ప్రభుత్వం ఇచ్చే రేటుకు, మార్కెట్ రేటుకు భారీ వ్యత్యాసం ఉండటంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. మార్కెట్ విలువలు రేషనలైజేషన్ చేయడానికి రిజిస్ట్రేషన్ శాఖకు అనుమతులు ఇచ్చామన్నారు. ఈ నెల 26 కల్లా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరలను సవరిస్తామని తెలిపారు. హిల్ట్ పాలసీలో దరఖాస్తు చేసుకునే వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామనీ, భూముల ధరలు పెరిగేలోపు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా పది శాతం చెల్లించే వెసులుబాటు కల్పిస్తున్నామని చెప్పారు. మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అకాల వర్షాలతో పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోవాలనీ, దానికి ఇన్‌చార్జీ మంత్రులు బాధ్యత తీసుకోవాలని సీఎం ఆదేశించారని తెలిపారు. నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సంఘాన్ని (మదర్ డెయిరీ) నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు అప్పగించే ఎంవోయూకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందనీ, పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి డైరీ ప్లాంట్ నిర్వహణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ ఎన్‌డీడీబీ చూసుకుంటుందని చెప్పారు.

## కొడవటంచలో లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న పీసిసి అధ్యక్షుడు



రేగొండ, ప్రజాస్ఫూర్తి: రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దంపతులు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారిని అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆలయ దర్శనం ఆనందాన్నిచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జాబ్ మేళా

**: కె.కోదండ రాములు**

జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కె.కోదండ రాములు సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ఇంటర్మీడియేట్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు విద్యార్హత కలిగిన యువత కోసం మార్కెటింగ్, ఫైనాన్స్, బ్యాంకింగ్, హెల్త్ కేర్, ఐ.టీ, బిజినెస్ సర్వీసెస్, కస్టమర్ సర్వీస్, హాస్పిటాలిటీ, డిజిటల్ మీడియా, లాజిస్టిక్స్ తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండనున్నాయి. ఈ జాబ్ మేళాను జిల్లా యువజన, క్రీడల శాఖ, ఇండస్ట్రీస్, కామర్స్ శాఖ, ఐటీ,ఈ&సి శాఖల సారథ్యంలో నిర్వహిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు (జనగామ, హన్మకొండ, వరంగల్, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్) చెందిన యువత కోసం మే 8 వ తేదీన వరంగల్ లో ఈ జాబ్ మేళా జరగనుంది. ఇందులో 50 కు పైగా కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. ఈ జాబ్ మేళా లో పాల్గొనదలచిన అభ్యర్థులు https://satg.telangana.gov.in/prajapalana/ వెబ్ సైట్ ద్వారా లేదా అందుబాటులో ఉన్న క్యూ అర్ కోడ్ ను స్కాన్ చేసి ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కార్యాలయం లేదా 9182552593 నంబర్ ను సంప్రదించవచ్చని తెలిపారు.

## కేరళలో కాంగ్రెస్ విజయం తో జిల్లా లో సంబరాలు



జనగామ, ప్రజాస్ఫూర్తి : కేరళ లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రం లోని డీసీసీ కార్యాల యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించా రు.ఈ సందర్భంగా ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. డీసీసీ అధ్యక్షు రాలు లకావత్ ధన్వంతి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజా అనుకూల విధానాలను అమలు చేయడంలో ముందుంటుందని పేర్కొన్నారు. కేరళ ప్రజలు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ఈ విజయంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆత్మ విశ్వాసం పెరిగిందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ విజయాన్ని పార్టీ కుటుంబ సభ్యులు సంబరంగా జరుపు కోవడం ఆనందకరమన్నారు.ఇటీవల నియమితులైన డీసీసీ ఉపాధ్యక్షులు ఉడత రవి యాదవ్, నూకల బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు జిల్లెల్ల సిద్దారెడ్డి, ఎం.డి అన్వర్, కోశాధికారి సరభూ మధు, కార్యదర్శులు జొన్నగాని కిష్టయ్య, అర్జుల సుధాకర్ రెడ్డి, లింగాల రాజేందర్ రెడ్డి లు డీసీసీ అధ్యక్షురాలిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతా నికి కృషి చేస్తామని, పార్టీని మరింత శక్తివంతంగా తీర్చి దిద్దేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుస్సా అంజయ్య, చింతకింది మల్లేష్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు పిట్టల సతీష్, మోటే శ్రీనివాస్, ఆకుల లక్ష్మయ్య, గాలి కృష్ణ, మహబూబ్, గొట్టె రాజశేఖర్, గోపగోని నరేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో కన్నీటి దృశ్యం.. పండ్లు అమ్మే బండే.. కొడుకు పాడెగా మారింది!



కరీంనగర్ : జిల్లాలో అత్యంత విషాదకరమైన సంఘటన వెలుగుచూసింది. కన్నకొడుకు అనారోగ్యంతో మృతిచెందగా, ఆ నిరుపేద తల్లిదండ్రులు అతడి మృతదేహాన్ని తమ తోపుడుబండిపైనే తరలించుకోవాల్సి వచ్చింది. ఈ హృదయ విదారక దృశ్యం స్థానికులను కంటతడి పెట్టించింది. వివరాల్లోకి వెళితే... శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన ఎల్కపెల్లి వీరయ్య, రుక్కమ్మ దంపతులు తోపుడుబండిపై పండ్లు అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు. వారి కుమారుడు యాకూబ్ (38) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆదివారం సాయంత్రం యాకూబ్ ఆరోగ్యం విషమించడంతో తల్లిదండ్రులు అతడిని తమ రేకుల షెడ్డు వద్దకు తీసుకొచ్చి 108 అంబులెన్స్ కోసం ఫోన్ చేశారు.అయితే, అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకునేసరికే యాకూబ్ ప్రాణాలు విడిచాడు. దీంతో వారు ఏమీ చేయలేక వెనుదిరిగారు. చేసేది లేక, తమ జీవనాధారమైన పండ్ల బండిపైనే కొడుకు మృతదేహాన్ని ఉంచి, ఇంటికి తరలించారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు సాఫీగా నిర్వహించాలి

**: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**



హైదరాబాద్/జనగామ, ప్రజాస్ఫూర్తి: రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వ హించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్ల పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షా లోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టా లని మంత్రి సూచించారు. టార్పాలిన్ కవర్లు, తాగునీరు, షామియానాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని, తేమ యంత్రాలు, ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు సిద్ధంగా ఉంచాలని అన్నారు. రైతులు ధాన్యం కుప్పలను ఎత్తైన ప్రదేశాల్లో ఉంచుకోవాలని, వాతావరణ హెచ్చరికలను ముందుగానే తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని జాప్యం లేకుండా రైస్ మిల్లులకు తరలించాలన్నారు. హమాలీలు, వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ, మండల స్థాయి అధికారులు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలని, మే నెలాఖరు కల్లా 80 శాతం కొనుగోళ్లు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, అన్ని కొను గోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు సరిపడా ఉండేలా చూడాలని, టోకెన్ విధానం ద్వారా మాత్రమే కొనుగోలు చేపట్టాలని, లోడింగ్, రవాణా సమాంతరంగా నిర్వ హించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. రోజువారీ కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్‌లో నమోదు చేసి 24 గంటల్లో రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. ఈ సమావేశం లో జెడ్పీ సీఈఓ రంగారావు, డీఆర్డీఓ నూరుద్దీన్, డీఏఓ అంబికా సోనీ, డీఎంఓ రామ కృష్ణ, డీడబ్ల్యూఓ కోదండ రాములు, ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్, డీసీఎస్ఓ పావని తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా, బాల్య వివాహాలపై న్యాయ అవగాహన సదస్సు




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి; గిరిజన ప్రాంతాల్లోని ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని జరుగుతున్న మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపడమే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ లక్ష్యం అని సీనియర్ న్యాయవాది వై చెన్న మల్లా రెడ్డి ఉద్ఘాటించారు. సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రేగుల గూడెం గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతోనో, ఇతరత్ర ఆశలు చూపి మహిళలను, పిల్లలను పట్టణాలకు తరలించే అక్రమ రవాణాదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా వేధింపులు ఎదురైతే భయపడకుండా పోలీసులకు లేదా న్యాయ సేవా సంస్థకు సమాచారం అందించాలని కోరారు.అనంతరం అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ మాట్లాడుతూ చిన్న వయసులోనే ఆడపిల్లలకు వివాహాలు చేయడం వల్ల వారి ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, వారి భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, దీనికి సహకరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గిరిజన ప్రజలకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ తరపున ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కరుణ శ్రీ, గిరిజనులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పుష్కరాల భద్రతపై ఎస్పీ సమీక్ష



భూపాలపల్లి, ప్రజాస్ఫూర్తి : కాళేశ్వరంలో మే 21 నుంచి జూన్ 1 వరకు జరగనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సమీక్ష నిర్వహించారు. నోడల్ అధికారితో కలిసి జరిగిన సమావేశంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఘాట్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలని సూచించారు. పుష్కరాల కోసం సుమారు 2,500 మంది పోలీసు సిబ్బందిని వినియోగించనున్నట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ కోసం దాదాపు 250 ఎకరాల్లో స్థలాలను గుర్తించి, వాటిని పరిశీలించారు. వన్‌వే ట్రాఫిక్ విధానం అమలు చేసి రద్దీని తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భక్తులకు సౌకర్యవంతమైన రాకపోకల కోసం రహదారుల అభివృద్ధి, తాగునీటి వసతుల కల్పన జరుగుతున్నట్లు పేర్కొన్నారు. అత్యవసర సేవలు, వైద్య సదుపాయాలు, లైటింగ్, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పుష్కరాలను విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సూర్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత

**: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



జనగామ, ప్రజాస్ఫూర్తి,: ప్రజావాణిలో ప్రజలు సమర్పించే అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షా లోమ్ తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని సిబ్బందితో స్వీయ గణన నమోదును చేపట్టాలని సూచించారు. ఈ గ్రీవెన్స్ లో మొత్తం 151 అర్జీలను స్వీకరించిన కలెక్టర్, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రంగారావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీ.డీ మాత్రు నాయక్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీడబ్ల్యూఓ కోదండరాములు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు చేయాలంటూ నిరసన

* **తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని ఆర్డీఓ కు వినతి.**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కురిసిన అకాల వర్షం పడగా హుస్నాబాద్ మార్కెట్ యార్డులో రైతులతో కలిసి తడిసిన మొక్కజొన్నలు, వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్కెట్ యార్డ్ కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా చేస్తున్న రైతులను మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డిని కలిసి మాట్లాడారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ పై అధికారులతో మాట్లాడి మధ్యాహ్నం వరకు గోనె సంచులు అందజేసి మొక్కజొన్న కొనుగోలు ప్రారంభిస్తామని అలాగే తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. చైర్మన్ ఇచ్చిన హామీ మేరకు రైతులు ధర్నాను విరమించారు.అదేవిధంగా మార్కెట్ యార్డును సందర్శించిన హుస్నాబాద్ ఆర్డీఓ వి. రామ్మూర్తిని కలిసి అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యం మరియు మొక్కజొన్నలను ప్రభుత్వం తక్షణమే కొనుగోలుచేయాలని బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నెలరోజులు గడిచినా సరైన స్థాయిలో కొనుగోళ్లు జరగక రైతులు రోజులు తరబడి మార్కెట్ యార్డుల్లోనే ఎదురుచూడాల్సి వస్తోందని తెలిపారు. అకాల వర్షాలతో వందలాది క్వింటాళ్ల ధాన్యం, మొక్కజొన్న తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమంపై కేవలం ప్రకటనలకే పరిమితమైందని, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ రైతుల సమస్యలపై స్పందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. రైతులకు నిజమైన సహాయం చేయాలంటే వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు చిత్తారి శ్రీనివాస్ భోజు రవీందర్ మేకల వికాస్ యాదవ్ దొంత బోయిన శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ డెయిరీ పాల ఉత్పత్తులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

* **నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**



నల్గొండ, ప్రజాస్ఫూర్తి : ప్రభుత్వ డెయిరీ విజయ పాల ఉత్పత్తులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రసాద్ ఉడిపి హోటల్ ఎదురుగా రవీందర్ నగర్ లో విజయ తెలంగాణ డెయిరీ మిల్క్ పార్లర్ షాప్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు కల్తీ లేని పాల ఉత్పత్తులను తెలంగాణ విజయ డెయిరీ అందిస్తుందన్నారు.మన్నికగా ఎలాంటి కల్తీ లేకుండా ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ పాల డెయిరీ ఆహార ఉత్పత్తులను ప్రజలకు తక్కువ ధరతో అందిస్తుందన్నారు ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా పాలు,నెయ్యి ,పెరుగు,బాదం మిల్క్ ,పన్నీర్, ఐస్ క్రీములు, కోవా, వాటర్ బాటిల్ ,కీర్ మీక్స్, మిల్క్ కేక్, బట్టర్ మిల్క్, ఫుల్ క్రీం పాలు, టెట్రా మిల్క్ ,తదితర ఉత్పత్తులను డెయిరీ నుండి ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. కల్తీ లేని ఆహార ఉత్పత్తులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు రామగిరి అఖిల్ రావు, అల్లి సుభాష్ యాదవ్, అల్లి మల్లికార్జున్ యాదవ్, పాల్గొన్నారు. డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ , విజయ డెయిరీ నల్గొండ జిల్లా డిస్ట్రిబ్యూటర్ వి రాజేంద్రప్రసాద్ ప్రోపరేటర్ పి.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి పరీక్షలు తప్పనిసరి

**: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

* **వరి తరువాత పప్పు ధాన్యా లు పండించాలని సూచన.**




జనగామ,ప్రజాస్ఫూర్తి: రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భం గా ప్రతి రైతు తమ భూమిలో మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. సోమవారం మండలం లోని చౌడారం గ్రామ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేల పరిరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, వరి పంట అనంతరం పప్పు ధాన్యాల ను పండించడం ద్వారా భూసారా న్ని కాపాడుకోవచ్చని తెలిపారు.భూమి సారాన్ని తెలుసుకోవడానికి మట్టి పరీక్షలు చేయించు కోవడం అవసరమని, నేల ఆరోగ్య కార్డుల ద్వారా నత్రజని, భాస్వరం, పొటాష్, సూక్ష్మ పోషకాల స్థితిని తెలుసుకొని, సరైన మోతాదులో ఎరువులు వినియోగిస్తే ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని వివరించారు. సేంద్రీయ ఎరువు లు, పచ్చి ఎరువులు, బయో ఫర్టిలైజర్ల వినియోగాన్ని పెంచా లని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు నేల ఆరోగ్య పరిరక్షణ, సమ తుల్య ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు మట్టి హెల్త్ కార్డులను కలెక్టర్ అందజేశారు. తదనంతరం వ్యవసాయ అధికారులు రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి సాంకేతిక సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, డిప్యూటీ డైరెక్టర్ అనిత, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమాకాంత్, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## నాగసానిపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు



ప్రజాస్ఫూర్తి, శ్రీరంగాపురం, వనపర్తి జిల్లా : మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పెబ్బర్ ఉమ్మడీ మండలం మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి మాట్లాడుతూ.. అన్నదాతలు ఎవరు కూడా అధైర్య పడరాదని, వారు సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఆమే పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వారు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయించవచ్చునని దళారుల మాటలు నమ్మే మోసపోకూడదు వారు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే అన్నదాతలకు ఎలాంటి సమస్యలు రానివ్వకుండా నిర్వాహకులు ప్రత్యేక దృష్టి దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుజాత, సీఈవో శివ, ఆనంద్ రెడ్డి, భీరం రాజశేఖర్ రెడ్డి, రామ్ రెడ్డి, యుగంధర్ రెడ్డి,రాజశేఖర్ యాదవ్, నిర్వాహకులు మార్ల కురుమూర్తి, శేఖర్ నాయుడు, గోవిందు, రాముడు, పరమేష్, మారుతయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ పట్టా ఇచ్చారు.. రికార్డుల నుంచి తొలగించారు

* సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని ఆర్డీవోకు
* ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గిరిజన మహిళ.



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో భూ పపరిశీలన చేసి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ఆర్డీఓ రామ్మూర్తికి ప్రజావాణిలో వంగరామయ్యపల్లి గ్రామానికి చెందిన లావుడ్య జ్యోతి అనే గిరిజన మహిళ ఫిర్యాదు చేశారు.సంవత్సరాలు గడుస్తున్న నాకు రెవెన్యూ అధికారులు న్యాయం చేయలేదని సదరు గిరిజన మహిళ ఆర్డీవో ఎదుట వాపోయారు. హుస్నాబాద్ మండలం పోతారం ఎస్ గ్రామ శివారులో 267 సర్వే నంబర్ లో ఒక ఎకరం విస్తీర్ణం గల భూమి కొనుగోలు చేశానని అప్పటి రెవెన్యూ అధికారులు నా పేరుతో ఆర్ ఓ ఆర్ లో నమోదు చేసి పట్టా ఇచ్చారని ఆ తర్వాత రికార్డు నుంచి తొలగించి వేరే పేరు మీద నా భూమిని బదలాయించారని ఆమె విలేకరుల ఎదుట వాపోయారు.రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు ఆర్జీ పెట్టుకున్న దరఖాస్తు తీసుకుని మీ సమస్యకు పరిష్కారం చూపుతామని చెప్పడమే తప్ప నాకు న్యాయం చేయడం లేదని ఆమె అన్నారు. సిద్దిపేట కలెక్టరేట్ లో ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేశానని అప్పటి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఇక్కడ తహసిల్దార్ కు సమస్యకు పరిష్కారం చూపాలని తెలిపారు. అయినప్పటికీ నాకు ఎలాంటి పరిష్కారం లభించలేదని నేను హైకోర్టును కూడా ఆశ్రయించడం జరిగిందని, హైకోర్టు కూడా నాకు అనుకూలంగా తీర్పు ఇచ్చి న్యాయం చేయాలని కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు నా భూ సమస్యకు పరిష్కారం లభించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.సమస్య కాగితాలకే పరిమితం అవుతున్నాయి తప్ప అధికారులు వచ్చి క్షేత్రస్థాయిలో ఎవరు కాస్తు చేస్తున్నారో చూసి వారికి న్యాయం చేయడంలో విఫలమయ్యారని ఇలాంటి భూ సమస్యలు అనేకం ఉన్నాయని ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి సదరు భూమిపై విచారణ జరిపించి అధికారులు నా భూ సమస్యకు పరిష్కారం చూపాలని ఆమె ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు విలేకరులకు తెలిపారు.

## జన్నారంలో బీజేపీ పార్టీ సంబరాలు



ప్రజాస్ఫూర్తి ,జన్నారం, పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా జన్నారం మండల బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఘనంగా సంబరాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక బస్ స్టాండ్, ప్రధాన కూడలిలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు."భారత్ మాతా కీ జై", "జై బీజేపీ" అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల నాయకులు మాట్లాడుతూ, ప్రధాని మోదీ నాయకత్వం, సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఎజెండాపై ప్రజలు నమ్మకం ఉంచి నాలుగు రాష్ట్రాల్లో బీజేపీకి పట్టం కట్టారని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు గుర్తించారని తెలిపారు. తెలంగాణలో కూడా రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు, పలువురు సీనియర్ నాయకులు, శంకరయ్య, మధుసూదన్ రావ్, గోలి చందు, ఎరుకల రమేష్ గౌడ్, వీరచారి శ్రీరాముల గంగాధర్ రామచంద్రం ఉపసర్పంచ్ అప్పాల జలపతి రాగుల సూర్యం యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెంగాల్, అస్సాంలో బీజేపీ విజయం పై జనగామ లో సంబరాలు



జనగామ,ప్రజాస్ఫూర్తి, మే 4: బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ సాధించి న విజయాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే వేది సుభాష్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారం చేపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బలమై న నాయకత్వం, ప్రజల మద్దతు తో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పేదల సంక్షేమం కోసం అనేక కార్య క్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు.దేశం లో కాంగ్రెస్ పార్టీ ప్రభావం తగ్గిపోయిందని, ప్రజలు ఆ పార్టీపై విశ్వాసం కోల్పోతున్నా రని విమర్శించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో బీజేపీ విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల దశమంతరెడ్డి, ఉడుగుల రమేష్, సరికొండ విద్యాసాగర్ రెడ్డి, లేగ రామ్మోహన్ రెడ్డి, తోకల ఉమారాణి, ఐలోని అంజిరెడ్డి, భాగాల నవీన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బొమ్మకంటి అనిల్, పెద్దోజు జగదీష్, దూసరి శివ కృష్ణ, గంటే ఉపేందర్, శశిధర్, గంధం రాములు,అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.


## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి లారీల కొరతను నివారించాలి

* సిపిఎం డిమాండ్



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : ధాన్యం కొనుగోలను వేగవంతం చేసి లారీల కొరతను వెంటనే నివారించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందడి సత్తిరెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని వెలువర్తి, కేర్చిపల్లి వీర్లగడ్డ ఐకెపి కేంద్రాల పరిశీలన కార్యక్రమం నిర్వహించి, వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లను నిర్వహిస్తున్నామని చెప్తున్నప్పటికీ అనేక గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్త నడకన కొనసాగుతున్నాయన్నారు. లారీల కొరత వల్ల ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వెంటనే లారీల కొరతను నివారించాలన్నారు.ఒకవైపు వాతావరణ శాఖ మే 14 నుండి ఋతుపవనాల ప్రారంభం జరుగుతుందని దీంతో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని చెబుతున్న ప్రభుత్వం కొనుగోళ్లను వేగవంతం చేయకపోవడం వల్ల రైతులు నష్టపోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని, వెంటనే కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు, తరుగు పేరుతో అధిక తూకం వేసి రైతులను మోసం చేస్తున్నారని వెంటనే అధిక తూకాన్ని నివారించి రైతులకు నష్టం జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మిల్లర్ల మధ్యన ఎదురవుతున్న సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపి రైతులు నష్టపోకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి: కాయితోజు లక్ష్మి-సోమన్న దంపతుల నూతన గృహప్రవేశ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మి గౌడ్ తన సోదరుడు సాయి గౌడ్ తో కలిసి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా సమ్మి గౌడ్ గృహ యజమానుల కుటుంబ సభ్యులను పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించి, వారి ఆనందంలో భాగస్వాములయ్యారు.. ఆయన అందించిన పట్టు వస్త్రాలు కేవలం బహుమతిగా కాకుండా, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచాయి. గృహప్రవేశం సందర్భంగా నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో సమ్మి గౌడ్ భక్తిశ్రద్ధలతో పాల్గొని, పూజ కార్యక్రమాలను ఆచార సంప్రదాయాల ప్రకారం నిర్వహించారు. వ్రతాంతరంలో స్వామివారి తీర్థప్రసాదాలను వినమ్రంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఇలాంటి శుభసందర్భాల్లో పరస్పరం ఆనందాన్ని పంచుకోవడం మన సంస్కృతికి అద్దం పడుతుంది. మన మధ్య ప్రేమాభిమానాలు, సేవా భావం పెరిగితే సమాజం మరింత బలపడుతుంది. ఈ నూతన గృహంలో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నిండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన గృహానికి ఆశీస్సులు అందజేశారు.

## వీధి కుక్కలు ప్రజలపై చేస్తున్న దాడులను అరికట్టాలి

: కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : 23వ వార్డు సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ ఆగ్రహం -వ్యక్తం చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 23వ వార్డులో అనేక ప్రజా సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కౌన్సిల్ సమావేశంలో 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత - జహంగీర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వీధి కుక్కల సంఖ్య , కోతులు అధికంగా పెరిగి ప్రజలపై దాడులు చేస్తున్నాయని, వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. అలాగే కోతుల సమస్య కూడా రోజు రోజుకూ పెరుగుతోందని, దీనిపై కూడా సంబంధిత అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. సైనిక్‌పూర్ నుంచి వచ్చే కృష్ణా నీటి సరఫరా ఆలస్యంగా జరుగుతోందని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నీటి సరఫరా సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వార్డులో కనీసం నలుగురు సానిటేషన్ సిబ్బంది ఉండేలా చూడాలని కోరారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కౌన్సిల్ అజెండాలో చేర్చాలని సూచించినప్పటికీ, దాన్ని పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ సాధారణ సమావేశాలు ప్రతి నెల నిర్వహించాల్సి ఉండగా, అవి సక్రమంగా జరగడం లేదని విమర్శించారు. ఫైనాన్స్‌కు సంబంధించిన 25 అజెండా అంశాల్లో 11 వార్షిక బడ్జెట్ ఎజెండా అంశాలు,మరో నాలుగు మున్సిపల్ మడుగులకు సంబంధించినవి కాగా, మిగతా తొమ్మిది అంశాలలో కేవలం రెండు వార్డులకే కేటాయించడం అన్యాయమని అన్నారు.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టణంలో కరెంట్ సమస్యలపై ముందస్తు ప్రణాళిక రూపొందించకుండా అజెండాలో చేర్చకపోవడాన్ని కూడా తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కౌన్సిలర్ బర్రె పూజిత -జహంగీర్ డిమాండ్ చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు దారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని ,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ మండలం, పర్వతగిరి గ్రామానికి చెందిన ఎం యాకమ్మ తనకు గ్రామం లో ఉన్న వ్యవసాయ పట్టా భూమి నుండి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో కొద్ది భాగం పోయిందని, అందుకుగాను నష్టపరిహారం ఇప్పించగలరని కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని సిద్ధార్థ మెస్ యజమాని నాగేంద్రబాబు తాము ఎం.ఎల్.సి ఎన్నికల నేపథ్యంలో బోజనాలను, ముఖ్యమంత్రి పర్యటనకు భోజనాలు సప్లై చేసిన ఖర్చులు ఇప్పించాలని కోరారు. కురవి మండలం, అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన కందయ్య తనకు ముగ్గురు కుమారులని తనకున్న భూమిని ముగ్గురు కుమారులకు పట్టా చేసి ఇచ్చానని, ఇప్పుడు తన యోగక్షేమాలు కుమారులు పట్టించుకోవడంలేదని తన ఆరోగ్యం సహకరించడం లేదని తనకు న్యాయం చేయాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 110 దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగులో మట్టి పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలి ఏఈఓ త్రిసంధ్య



ప్రజాస్ఫూర్తి , జన్నారం, పంటల సాగులో మట్టి పరీక్షలకు ప్రతి రైతు ప్రాధాన్యత ఇవ్వాలని జన్నారం క్లస్టర్ ఏఈఓ మల్యాల త్రిసంధ్య సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం పోనకల్ రైతు వేదికలో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ, మట్టి పరీక్షల ద్వారా భూమిలోని పోషకాల లోపాలను గుర్తించి, అవసరమైన మేరకే ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం, ఎరువుల సమతుల్య వినియోగం, కీటక నియంత్రణపై పలు సలహాలు, సూచనలు చేశారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు.అనంతరం రైతులతో కలిసి క్షేత్ర సందర్శన చేసి, మట్టి పరీక్షకు మట్టి నమూనాను శాస్త్రీయ పద్ధతిలో ఎలా సేకరించాలో స్వయంగా తీసి చూపించారు.ముఖ్య అతిథిగా హాజరైన జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ప్రతి రైతు వ్యవసాయ శాఖ సూచనలు తప్పకుండా పాటించాలని, సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని కోరారు. ప్రతి పంటకు ముందు మట్టి పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ కౌన్సిలర్ రవీందర్ రావు, చింతలపల్లి వెటర్నరీ వైద్యాధికారి రాజకుమార్, నాయకులు అజ్మీరా నందు నాయక్, కృషి సఖీలు జక్కుల రజిత, గోగు అంజలి, సాయిల్ హెల్త్ వాలంటీర్లు, అధిక సంఖ్యలో రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

* జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



భువనగిరి ప్రజాస్ఫూర్తి : కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి, వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 60 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 42,జిల్లా పంచాయతీ 2, సర్వే ల్యాండ్ 6 కోపరేటివ్ 2, జిల్లా పంచాయతీ 2, ఎస్సీ వెల్ఫర్,ఇరిగేషన్,మత్స్య శాఖ, ట్రాన్స్‌పోర్ట్, మున్సిపాలిటీ ,సివిల్ సప్లైస్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి ,డి.ఆర్.ఓ జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతులపై తక్షణ చర్యలు

* అదనపు కలెక్టర్ వేణుగోపాల్



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వెంటనే పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పిడి రవీంద్రనాథ్ తో కలసి ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించడంతోపాటు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి ఫిర్యాదులోని మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో మైనారిటీలకు ప్రాధాన్యత లేదు

: ఎండీ ఖాజా భక్ష్



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం:కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీలో మైనారిటీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఖాజా భక్ష్ వెల్లడించారు. సోమవారం ఆయన స్తానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో మైనారిటీలకు తగిన సీట్లు కేటాయించడంలో పార్టీ విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మైనారిటీ సెల్ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ, తనకు కూడా పోటీ చేసే అవకాశం కల్పించకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో సైతం మైనారిటీ నాయకులకు కనీస ప్రోటోకాల్ ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు.'మైనారిటీల హక్కులకు, ఆత్మగౌరవానికి గుర్తింపు లేని పార్టీలో నేను కొనసాగలేను. అందుకే మనస్తాపంతో కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని, భవిష్యత్తులో మైనారిటీలకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఇచ్చే పార్టీలో చేరుతానని ప్రకటించారు.

## శంషాబాద్‌లో ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్



హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్ర యంలో ఇండిగో విమానం అత్యవస రంగా ల్యాండింగ్ అయ్యింది. టేకాఫ్ అయిన అరగంటకే విమానాశ్రయానికి తిరిగి వచ్చింది. ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారు. విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు సాంకేతిక లోపమే కారణమని అధికారులు తెలిపారు.

## రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జూనియర్ అసిస్టెంట్

హైదరాబాద్: బోరబండ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు చేపట్టింది. జూనియర్ అసిస్టెంట్ శ్రీలత రూ.లక్ష లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. డీఎస్పీ మాజిద్ అలీఖాన్ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి.

GOVERNMENT OF TELANGANA
ANTI-CORRUPTION BUREAU
HONESTY OBJECTIVITY SINCERITY

## మౌనం కాదు పరిష్కారం.. సైబర్ నేరాలపై వెంటనే ఫిర్యాదు చేయండి

: డీజీ చారు సిన్హా



డిజిటల్ మాధ్యమాల్లో మహిళలు, చిన్నారుల భద్రతే ప్రధాన లక్ష్యంగా సైబర్ నేరాలను అరికట్టేందుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర మహిళా భద్రతా విభాగం డైరెక్టర్ జనరల్ చారు సిన్హా స్పష్టం చేశారు. ఆన్‌లైన్ వేధింపులపై బాధితులు మౌనంగా ఉండటం వల్ల నేరస్తులు మరింత బరితెగించే ప్రమాదం ఉందని, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. తెలంగాణ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో వినూత్నంగా చేపట్టిన స్టాండ్ విత్ హర్ ప్రచారంలో భాగంగా సోమవారం హైదరాబాద్‌లోని లక్డీకాపూల్ డీజీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో డిజిటల్ హుందాతనం గౌరవం అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న డీజీ చారు సిన్హా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

**సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయండి..**

మొబైల్ ఫోన్ సోషల్ మీడియా వినియోగంలో నెటిజన్లు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని డీజీ అన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ వేదికలపై ఇతరుల ఏకాంతాన్ని అంగీకారాన్ని గౌరవించడమే అసలైన హుందాతనమని ఆమె అభివర్ణించారు. సామాజిక మాధ్యమాల్లో మనం చేసే పోస్టులు లేదా సమాచార మార్పిడి ఇతరుల మనోభావాలను ఎలా దెబ్బతీస్తాయో ముందుగానే అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం సైబర్ స్పేస్‌లో సైబర్ స్టాకింగ్, ట్రోలింగ్, బల్లీయింగ్, డాక్సింగ్ వంటి వేధింపులు పెరిగిపోతున్నాయని, వీటి పట్ల యువత, విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ విద్వేషాల కోసం దుర్వినియోగం చేయకుండా, ఆన్‌లైన్‌లో సానుకూల వాతావరణాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె అన్నారు.

**బాధితులకు అండగా..**

ఆన్‌లైన్‌లో ఎవరైనా వేధింపులకు గురైతే ఏమాత్రం భయపడకుండా వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్స్ లేదా పోలీసు హెల్ప్‌లైన్ నంబర్లను ఆశ్రయించి ఫిర్యాదు చేయాలని డీజీ అన్నారు. బాధితులకు అండగా ఉండేందుకు పటిష్టమైన చట్టపరమైన నిబంధనలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. వేధింపులను అడ్డుకోవడంలో బాధితులకు మద్దతుగా నిలవడంలో సమాజం సమిష్టిబాధ్యత వహించాలన్నారు. సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ సదస్సులో సైబర్ భద్రత, చట్టపరమైన అంశాలపై వారు అడిగిన పలు సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. యువతలో డిజిటల్ భద్రత పట్ల విస్తృత అవగాహన కల్పించేందుకు తమ విభాగం నిరంతరం కృషి చేస్తుందని డీజీ చారు సిన్హా తెలిపారు.

# రైతు వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలి

* నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి



రంగారెడ్డి జిల్లా, ప్రజాస్ఫూర్తి : ఈ నెల 4వ తేదీ నుండి ప్రారంభమైన రైతు వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (89) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ - 24, ఇతర శాఖలు - 65, మొత్తం 89 దరఖస్తులు అందాయని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని వివరించాలని సంబంధిత అధికారులకు సూచించారు జనాభా గణన 2027 కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయగణన ఆన్ లైన్ పోర్టల్ (se.census.gov.in) వెబ్ సైట్ ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని, ఏప్రిల్ 26 నుండి ప్రారంభమయిన ఈ స్వీయగణన కార్యక్రమం మే 10 వరకు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ స్వీయ గణన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేయాలని అన్నారు. స్వీయ గణన లో గుర్తించబడిన ఉద్యోగులు సర్వే నిమిత్తం ఇంటికి వచ్చినపుడు మీ ఐడి వివరాలు తెలియపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు



స్టేషన్ ఘనపూర్ / జనగామ, ప్రజాస్ఫూర్తి : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క 7వ తేదిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారు లకు సూచించారు. సోమవారం సభ స్థలాని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే కడియం. అనంతరం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యా లయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో దాదాపు రూ.50 కోట్ల వ్యయంతో నిర్మించిన 7 విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించనున్న ట్లు తెలిపారు. వేలేరు మండలం పీచరలో 132/33 కేవీ ఉప కేంద్రం, చిల్పూర్ మండలం కొండాపూర్, జఫర్గఢ్ మండలం సాగరం, రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామాల్లో 33/11 కేవీ ఉప కేంద్రాలను ప్రారంభించనున్నారు. అదే విధంగా చిల్పూర్ మండలం లోని లింగంపల్లి, పల్లగుట్ట, నష్కల్ ప్రాంతాల్లో కొత్త ఉప కేంద్రాలకు శంకుస్థాపనలు చేపట్టనున్నారు. పల్లగుట్టలో సుమారు 5 వేల మంది పాల్గొనేలా బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలి పారు. సభ ఏర్పాట్లలో విద్యుత్, తాగునీరు, శిలాఫలకాల ఏర్పా టు వంటి అంశాల్లో ఎటువంటి లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు, మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు మోడల్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించా రు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తైన వాటిని ప్రారంభించేందు కు సిద్ధంగా ఉంచాలని, లబ్ధిదారు లు హాజరయ్యేలా చూడాలని చెప్పారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరిత గతిన మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్య క్రమాన్ని విజయవంతం చేయా లని కోరారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ పర్యటనలో ఎటువంటి లోపాల కు తావు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో గెలిచి మోడీకి కానుక ఇస్తాం: MP

హైదరాబాద్ : ప్రధాని మోడీ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో అడుగుపెడుతుండటంతో రాష్ట్ర ప్రజల్లో ఆసక్తి, ఉత్సాహం కనిపిస్తోందని రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆయన రాక కోసం ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సోమవారం పరేడ్‌గ్రౌండ్‌లో బహిరంగ సభకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ.. మోడీ అజెండా ఎప్పుడూ అభివృద్ధి, పేదల సంక్షేమం, పారదర్శక పాలన అనే అంశాలపైనే ఉంటుంది. దేశవ్యాప్తంగా పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు బీజేపీ, ఎన్డీయే పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తూ గెలిపిస్తున్నారని తాజా ఎన్నికల ఫలితాలు మరొకసారి స్పష్టంగా చూపించాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో, బీజేపీ పాలిత అస్సాంను మినహాయిస్తే, మిగతా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. అవినీతి, కుటుంబ పాలన, ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా ఆ ప్రభుత్వాలను ప్రజలు తిరస్కరించారు. అస్సాంలో మాత్రం బీజేపీ పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రోఇంకంబెన్సీ ఓటుతో మళ్లీ ఆశీర్వదించారు. తెలంగాణలో కూడా ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనపై విసుగుతో ఉన్నారు. ఈ రెండు పార్టీలూ రాష్ట్ర సంపదను దుర్వినియోగం చేశాయని, ఒకటి కుటుంబ పాలనతో, మరొకటి ఢిల్లీలోని కుటుంబ రాజకీయాలే ప్రాధాన్యంగా పనిచేస్తున్నాయని ప్రజలు గ్రహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరాల్లో తెలంగాణ అభివృద్ధికి భారీ స్థాయిలో నిధులు కేటాయించిందన్నారు. తెలంగాణలో కూడా అహంకారపూరిత పాలనను ప్రజలు ఇప్పటికే తిరస్కరించిన దాఖలాలు ఉన్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతోంది.

## మమతా బెనర్జీకి షాక్.. భవానీపూర్‌లో ఓటమి



కోల్‌కతా: పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీకి షాక్! ఆమె పోటీ చేసిన భవానీపూర్ స్థానం నుంచి ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15 వేలకుపైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇక బెంగాల్‌లో భాజపా 200కుపైగా సీట్లతో ఘన విజయాన్ని సొంతం చేసుకోగా.. తృణమూల్ కాంగ్రెస్ ఇప్పటి వరకూ కేవలం 72 స్థానాల్లోనే విజయం సాధించింది. మరో 7 స్థానాల్లో ముందంజలో ఉంది. 2021లోనూ మమతా బెనర్జీని సువేందు అధికారి ఓడించిన విషయం తెలిసిందే.

## ఓటమి తర్వాత సీఎం స్టాలిన్ తొలి రియాక్షన్ ఇదే..!



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు గట్టి షాక్ తగిలింది. సినీ నటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ అత్యధిక సీట్లతో సత్తా చాటింది. ఈ ఎన్నికల్లో సీఎం ఎంకే స్టాలిన్‌తో పాటు అనేకమంది మంత్రులూ ఓటమిని చవిచూశారు. కొళత్తూర్ నుంచి బరిలో నిలిచిన స్టాలిన్ టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో 9వేల ఓట్ల తేడాతో పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఓటమి అనంతరం స్టాలిన్ తొలిసారి 'ఎక్స్' వేదికగా స్పందించారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పును సవినయంగా అంగీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. "గత ఐదేళ్లలో మేం ఎన్నో పథకాలు, సుపరిపాలనను ప్రజలకు అందించాం. తమిళనాడును అన్ని విధాలుగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లాం. మేం చేసిన పనులనే ప్రధానంగా చూపించి ఓట్లు అభ్యర్థించాం. సంక్షేమ పథకాలను నిరంతరాయంగా కొనసాగిస్తామనే నిర్దిష్టమైన హామీలతోనే ప్రచారం చేశాం. డీఎంకే సారథ్యంలోని కూటమికి మద్దతుగా ఓటు వేసిన ప్రజలందరికీ నా కృతజ్ఞతలు. మేం కేవలం ఓటు వేసిన వారి కోసమే కాదు.. ఓటేయని వారి కోసమూ పనిచేశాం. అన్ని వర్గాల ప్రజలకు నిజాయతీగా, నా మనఃసాక్షికి అనుగుణంగానే సేవలందించాను. నా శక్తికి మించి పనిచేశాను. నాతో పాటే పార్టీ కార్యకర్తలూ భుజం భుజం కలిపి పనిచేశారు.. వారందరికీ కృతజ్ఞతలు. నా రాజకీయ జీవితంలో గొప్ప విజయాలను చూసినట్లే అపజయాలనూ ఎదుర్కొన్నాను. నేను కేవలం గెలుపోటముల కన్నా ఆదర్శాలు, విధానాలపై పనిచేసే వ్యక్తిని. డీఎంకే రాజకీయ ప్రస్థానం నిర్విరామంగా కొనసాగుతుంది. ఇప్పటివరకు ఆదర్శవంతమైన పాలక పార్టీగా పనిచేసిన డీఎంకే.. ఇకపై అదే తరహాలో ప్రతిపక్షంగా తన బాధ్యతను నిర్వర్తిస్తుంది" అని పేర్కొన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పూర్తి ఫలితాలు వెలువడ్డాయి. ఇక్కడ మొత్తంగా 234 స్థానాలు ఉండగా.. టీవీకే 107 చోట్ల గెలుపొంది అతి పెద్ద పార్టీగా అవతరించగా.. డీఎంకే కూటమి 74, అన్నాడీఎంకే కూటమి 53 స్థానాలు సాధించాయి.

## 'టీవీకే అద్భుత ప్రదర్శన'.. విజయ్‌కు రాహుల్ గాంధీ ఫోన్



కేరళ ఓటర్లు నిర్ణయాత్మక తీర్పు అందించా రని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తాను ఇంతకుముందు చెప్పినట్లుగా.. కేరళలో ప్రతిభ, సామర్థ్యాలు ఉన్నాయని.. ఇప్పుడు, ఆ రెండింటినీ సద్వినియోగం చేసుకునే యూడీఎఫ్ ప్రభుత్వం ఏర్పడనుందని తెలిపారు. త్వరలోనే కేరళకు వెళ్తానని 'ఎక్స్' వేదికగా చెప్పారు. తమిళనాడు ఫలితాల్లో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించిన నేపథ్యంలో.. విజయ్‌కు రాహుల్ గాంధీ ఫోన్ చేసి అభినందించారు. "టీవీకే అద్భుతమైన ఫలితం సాధించింది. పెరుగుతోన్న యువస్వరం ప్రాధాన్యాన్ని ఈ తీర్పు ప్రతిబింబిస్తోంది. ఇక్కడి ప్రజల ప్రయోజనాలు కాపాడే విషయంలో ఎప్పుడూ ముందుంటాం" అని తెలిపారు. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సత్తా చాటింది. 140 స్థానాలకుగానూ 102 కైవసం చేసుకుంది. దీంతో పదేళ్ల తర్వాత రాష్ట్రంలో మరోసారి అధికారం చేపట్టనుంది. మరోవైపు, తమిళనాడులో మొత్తం 234 స్థానాలు ఉండగా.. టీవీకే ఇప్పటివరకు 100కుపైగా స్థానాల్లో విజయం సాధించింది. పూర్తి ఫలితాలు వెల్లడి కావాల్సి ఉంది.

## కేరళ సీఎం ఎవరు? తెరపైకి పలువురి పేర్లు.. శశిథరూర్‌కు అవకాశం దక్కేనా?



తిరువనంతపురం: కేరళలో దశాబ్దం తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ (UDF) అధికారంలోకి వచ్చింది. 140 స్థానాలకు గానూ 102 స్థానాల్లో విజయం సాధించింది. దీంతో ఇప్పుడు సీఎం అభ్యర్థి ఎవరనే చర్చ మొదలైంది. ఈ క్రమంలో పలు పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. వీడీ సతీశన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల, శశి థరూర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కేరళలోని పరవూర్ నుంచి విజయం సాధించిన వీడీ సతీశన్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రస్తుతం కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. అలప్పుళ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న కేసీ వేణుగోపాల్ పేరు కూడా వినిపిస్తోంది. ప్రస్తుతం ఆయన పార్టీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఎల్‌డీఎఫ్ తొలిసారి అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా వ్యవరించిన రమేశ్ చెన్నితల కూడా సీఎం రేసులో ఉన్నారు. తాజా ఎన్నికల్లో హరిపాద్ నియోజకవర్గంలో సీపీఐ అభ్యర్థిపై 23వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మంచి వక్తగా పేరున్న కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పేరు కూడా వినిపిస్తోంది. భాజపాకు అనుకూలంగా వ్యవహరిస్తారన్న ఆరోపణలు ఆయనకు ప్రతిబంధకంగా మారే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి పీఠం గురించి మీడియా ఆయన్ను ప్రశ్నించగా.. అధిష్ఠానం నిర్ణయిస్తుందని సమాధానమిచ్చారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం అభ్యర్థి ఎవరనేది వెల్లడించకుండానే కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ బరిలోకి దిగి విజయం సాధించింది. పార్టీ, కూటమి ఎమ్మెల్యేల అభిప్రాయం తీసుకుని తదుపరి సీఎం ఎవరనేది పార్టీ నిర్ణయిస్తుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి.

**విజయన్ రాజీనామా**

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి పినరయి విజయన్ రాజీనామా చేశారు. గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌ను కలిసి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. గడిచిన రెండు దఫాలుగా ఆయన ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. తాజా ఎన్నికల్లో ధర్మదం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించారు.

## 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'.. హర్మూజ్ జలసంధిపై ట్రంప్ కొత్త ప్లాన్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతోన్న వేళ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. హర్మూజ్ జలసంధిలో చిక్కుకుపోయిన విదేశీ నౌకలను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడానికి 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'ను ప్రకటించారు. ఈ మేరకు ఆయన ట్రూత్‌సోషల్‌లో పోస్టు పెట్టారు. ఈ యుద్ధంలో భాగం కాని చాలా దేశాలకు చెందిన నౌకలు ఈ జలసంధిలో చిక్కుకుపోయాయని ట్రంప్ తెలిపారు. వాటిని విడిపించుకోవడం కోసం ఆయా దేశాలు అమెరికా సాయాన్ని కోరాయన్నారు. వారి అభ్యర్థన మేరకు హర్మూజ్ నుంచి నౌకలు సురక్షితంగా బయటపడేందుకు తాము సాయం చేస్తామన్నారు. ఇందుకోసం ఆయా నౌకలకు అమెరికా బలగాలు మార్గనిర్దేశం చేస్తాయన్నారు. దీనికి 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'గా పేరు పెట్టారు. ఇది సోమవారం ఉదయం (పశ్చిమాసియా కాలమానం ప్రకారం) నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఈ ప్రక్రియను ఒక మానవతా చర్యగా ట్రంప్ అభివర్ణించారు. చాలా నౌకల్లోని సిబ్బంది ఆహారం, నిత్యావసరాల నిల్వలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. తాము తలపెట్టిన ఈ మానవతా ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలిగినా.. దాన్ని బలప్రయోగంతో ఎదుర్కొంటామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా తమ ప్రతినిధులు ఇరాన్‌తో సానుకూలమైన చర్చలు జరుపుతున్నారన్నారు. ఈ చర్చలు అందరికీ మంచి ఫలితాలిస్తాయని తాను భావిస్తున్నట్లు తెలిపారు.

## కేరళలో వికసించిన మూడు 'కమలాలు'!



కేరళలో పదేళ్ల తర్వాత భాజపా ఖాతా తెరచింది. నేమోం, చాతన్నూర్, కాళకూటం అసెంబ్లీ నియోజకవర్గాలను కైవసం చేసుకుంది. తమకు ఒక్క సీటు కూడా రాదని కాంగ్రెస్, సీపీఎంలు చేసిన వ్యాఖ్యలకు ఈ ఫలితాలే సమాధానమని కాషాయ పార్టీ కేరళ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ తాను పోటీ చేసిన కంజిరప్పల్లిలో మూడో స్థానంలో నిలిచారు. నేమోం స్థానంలో రాజీవ్ చంద్రశేఖర్ తన సమీప అభ్యర్థిపై 4,978 ఓట్ల తేడాతో గెలుపొందారు. చాతన్నూర్‌లో బీబీ గోపకుమార్ 4,398 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాళకూటంలో కేంద్ర మాజీ మంత్రి వి.మురళీధరన్ 428 ఓట్ల తేడాతో గట్టెక్కారు. కేరళ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భాజపా తొలిసారి 2016లో ఓ సీటు సాధించింది. నేమోం నియోజకవర్గం నుంచి సీనియర్ నేత రాజగోపాల్ గెలిచారు. 2021లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. కేరళలో మొత్తం 140 స్థానాలు ఉండగా.. తాజా ఫలితాల్లో 102 స్థానాల్లో విజయంతో యూడీఎఫ్ సెంచరీ కొట్టినట్లయ్యింది. 2021 ఎన్నికల్లో 62 స్థానాల్లో గెలిచిన ఎల్డీఎఫ్.. ఈ సారి 35కే పరిమితమైంది. ధర్మదం నుంచి పోటీ చేసిన సీఎం పినరయి విజయ్ 19,247 ఓట్ల తేడాతో గెలుపొందారు.

## ఒడుదుడుకుల మధ్య లాభపడ్డ సూచీలు..

**సెన్సెక్స్ 356 పాయింట్లు ప్లస్**

**స్వల్ప లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు**

**సెన్సెక్స్ 356 పాయింట్లు పెరిగి 77,269 వద్ద క్లోజ్**

**నిఫ్టీ 121 పాయింట్లు లాభపడి 24,119 వద్ద స్థిరపడింది**

**ఐటీ, బ్యాంకింగ్ రంగాల అమ్మకాల ఒత్తిడితో తగ్గిన లాభాలు**


**రియల్టీ, మెటల్ షేర్లు రాణించగా, మిడ్‌క్యాప్ సూచీలు లాభపడ్డాయి**



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాలతో ముగిశాయి. అయితే, ట్రేడింగ్ ప్రారంభంలో నమోదైన భారీ లాభాలను చివరికి నిలుపుకోలేకపోయాయి. కొనసాగుతున్న ఎన్నికల ఫలితాల నేపథ్యంలో నెలకొన్న అనిశ్చితి, ఐటీ, బ్యాంకింగ్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు ఒడుదుడుకులకు లోనయ్యాయి. చివరికి, సెన్సెక్స్ 356 పాయింట్ల లాభంతో 77,269.40 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 121.75 పాయింట్లు పెరిగి 24,119.30 వద్ద ముగిసింది.

ట్రేడింగ్ సెషన్‌లో ఫ్రంట్‌లైన్ సూచీల కంటే బ్రాడర్ మార్కెట్లు మెరుగైన పనితీరు కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.63%, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.70% చొప్పున లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే, రియల్టీ, మెటల్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించగా, ఐటీ, పీఎస్‌యూ బ్యాంకింగ్ షేర్లు వెనుకబడ్డాయి. దీంతో సూచీల లాభాలు పరిమితమయ్యాయి. సెన్సెక్స్ సూచీలో అదానీ పోర్ట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎటర్నల్, మారుతీ సుజుకీ ఇండియా అత్యధికంగా లాభపడిన వాటిలో ఉన్నాయి. మరోవైపు, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టీసీఎస్, ఇండిగో, ఐటీసీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టపోయాయి. మార్కెట్ నిపుణుల ప్రకారం, నిఫ్టీకి సమీప కాలంలో 24,000, 23,800 స్థాయిల వద్ద బలమైన మద్దతు ఉంది. అదే సమయంలో 24,200--24,300 స్థాయిల వద్ద నిరోధం ఎదురవుతోంది. అంతర్జాతీయంగా, హోర్ముజ్ జలసంధిలో చిక్కుకున్న నౌకల భద్రత కోసం యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ఆపరేషన్ ఫ్రీడమ్' ప్రకటించడంతో ముడి చమురు ధరలు భారీగా పడిపోయాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 0.39 శాతం తగ్గి 107.75 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. రాజకీయ పరిణామాలు, ప్రపంచ ఆర్థిక సంకేతాల నేపథ్యంలో మార్కెట్లలో అనిశ్చితి కొనసాగవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## తమిళనాట ఫలితాల ప్రభావం.. సన్‌టీవీ షేర్లు 10% పతనం



**ముంబై:** తమిళనాడు ఎన్నికల ఫలితాల్లో సినీ నటుడు విజయ్ టీవీకే పార్టీ అనూహ్యంగా దూసుకురావడం, అధికార డీఎంకే ఘోర వైఫల్యం నేపథ్యంలో సన్‌టీవీ నెట్‌వర్క్ షేర్లు పతనమయ్యాయి. ఓ దశలో సన్‌టీవీ షేరు విలువ బీఎస్‌ఈలో 9.5 శాతం మేర పతనమై రూ.547.55 వద్ద కనిష్ఠాన్ని తాకింది. మార్కెట్ ముగిసే సమయానికి 5.38 శాతం నష్టంతో రూ.573 వద్ద ముగిసింది.

తమిళనాడులో గత కొన్ని దశాబ్దాలుగా అధికార పీఠం డీఎంకే, అన్నాడీఎంకే మధ్య చేతులు మారుతూ వస్తోంది. కానీ, ఈసారి ఎన్నికల్లో మాత్రం విజయ్ పార్టీ అనూహ్యంగా తెర పైకి వచ్చింది. 100కు పైగా స్థానాల్లో ఆ పార్టీ దూసుకెళుతోంది. అన్నాడీఎంకే రెండో స్థానంలో ఉండగా.. డీఎంకే ఏకంగా మూడో స్థానానికి పరిమితమైంది. దీంతో సన్‌టీవీ షేర్లు క్షీణించాయి. సన్‌టీవీ యజమాని అయిన కళానిధి మారన్ స్టాలిన్‌కు దగ్గరి బంధువు కావడం గమనార్హం.

మరోవైపు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల ఆరంభ లాభాలు ఆవిరయ్యాయి. ఉదయం భారీ లాభాల్లో ప్రారంభమై ఓ దశలో దాదాపు వెయ్యి పాయింట్లు లాభపడిన సెన్సెక్స్.. దాదాపు 700 పాయింట్లు కోల్పోయింది. మధ్యాహ్నం 12.50 గంటలకు 319 పాయింట్ల లాభంతో 77,232 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 96 పాయింట్ల లాభంతో 24,094 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, హిందుస్థాన్ యునిలివర్, ఎల్అండ్‌టీ, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్ స్టాక్స్ లాభాల్లో కొసాగుతుండగా.. కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్, టీసీఎస్, ఐటీసీ స్టాక్స్ నష్టాల్లో కొనసాగుతున్నాయి.

## ఐటీ వ్యయాలు పెంచుదాం..

**ప్రభుత్వ రంగ బ్యాంకుల సన్నాహాలు**

**ఆంథ్రోపిక్ మిథోస్‌తో సైబర్ ముప్పు నేపథ్యం**




**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ ఐటీ వ్యవస్థలను పటిష్ఠం చేయడానికి, ఖాతాదారుల డేటాను కాపాడేందుకు ఐటీ వ్యయాల పెంపునకు సిద్ధమవుతున్నాయి. ఆంథ్రోపిక్ సంస్థకు చెందిన క్లాడ్ మిథోస్ ఏఐ టూల్ వల్ల ఆర్థిక డేటా భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్న ఆందోళనలే ఇందుకు నేపథ్యం. ఐటీ వ్యవస్థల సైబర్ సెక్యూరిటీ బలహీనతలను గుర్తించి, బయటపెట్టడంలో మిథోస్ అధునాతన సామర్థ్యాలు బలంగా ఉన్నందున.. బ్యాంకింగ్ వ్యవస్థలకు ముప్పు ఏర్పడుతుందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. సాఫ్ట్‌వేర్ లోపాలు బయటపడిన తర్వాత, వాటిని ఆయుధంగా మార్చుకునే సమయం గతంలో 19 రోజులుగా ఉండగా, ప్రస్తుతం అది 72 గంటల కంటే తక్కువకు పడిపోయింది. ఈ నేపథ్యంలోనే బ్యాంకులు అప్రమత్తమయ్యాయి.

### మనుగడకు తప్పదు

సైబర్ దాడులను నిరోధించేందుకు ఐటీ వ్యవస్థలను మరింత పటిష్ఠం చేయడానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఐటీపై ఖర్చు పెంచనున్నట్లు పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ ఎండీ, సీఈఓ స్వరూప్ కుమార్ సాహా తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం కంటే ఈ సారి ఐటీ వ్యయాలు ఎక్కువగా ఉంటాయని, అందులో ప్రధాన భాగం సైబర్ భద్రతకే కేటాయిస్తామని యూకో బ్యాంక్ ఎండీ, సీఈఓ అశ్వనీ కుమార్ స్పష్టం చేశారు.

# రోహిత్, రికెల్టన్ విధ్వంసం..

## భారీ లక్ష్యాన్ని ఊదేసిన ముంబై

**వాంఖడేలో లక్నోపై 6 వికెట్ల తేడాతో ముంబై గెలుపు**

**229 పరుగుల భారీ లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించిన ముంబై**

**ఓపెనర్లు రోహిత్ (84), రికెల్టన్ (83) అర్ధశతకాలతో విధ్వంసం**

**లక్నో తరపున నికోలస్ పూరన్ 21 బంతుల్లోనే 63 పరుగులతో మెరుపులు**

**మరో 8 బంతులు మిగిలి ఉండగానే ముంబై విజయం**



**ముంబై:** ఐపీఎల్ 2026లో భాగంగా వాంఖడే స్టేడియంలో జరిగిన భారీ స్కోర్ల మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ ఘనవిజయం సాధించింది. లక్నో సూపర్ జెయింట్స్ నిర్దేశించిన 229 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 8 బంతులు మిగిలి ఉండగానే 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్లు ర్యాన్ రికెల్టన్ (32 బంతుల్లో 83), రోహిత్ శర్మ (44 బంతుల్లో 84) వీరవిహారం చేసి ముంబై విజయాన్ని సులభతరం చేశారు.

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ముంబై ఇండియన్స్‌కు లక్నో బ్యాటర్లు చుక్కలు చూపించారు. ముఖ్యంగా నికోలస్ పూరన్ (21 బంతుల్లో 63; 1 ఫోర్, 8 సిక్సర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి మిచెల్ మార్ష్ (44), హిమ్మత్ సింగ్ (40 నాటౌట్) తోడవడంతో లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీ స్కోరు చేసింది. ముంబై బౌలర్లలో కార్బిన్ బాష్ రెండు వికెట్లు తీశాడు.

భారీ లక్ష్య ఛేదనలో ముంబైకి ఓపెనర్లు రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్టన్ అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 10.5 ఓవర్లలోనే 143 పరుగులు జోడించి మ్యాచ్‌ను లక్నో చేతుల్లోంచి లాగేశారు. ముఖ్యంగా రికెల్టన్ 8 సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. వీరిద్దరూ ఔటయ్యాక తిలక్ వర్మ (11), సూర్యకుమార్ యాదవ్ (12) త్వరగానే పెవిలియన్ చేరినా, నమన్ ధీర్ (23 నాటౌట్), విల్ జాక్స్ (10 నాటౌట్) మిగిలిన పని పూర్తి చేసి ముంబైకి అద్భుత విజయాన్ని అందించారు.



## ఐపీఎల్‌లో నమ్మలేని ఘటన..

**మార్క్ వుడ్‌కు ఓనర్ వింత ఆఫర్!**


**ఐపీఎల్‌లో తనకో వింత అనుభవం ఎదురైందన్న మార్క్ వుడ్**

**తీవ్ర జ్వరంతో బాధపడుతున్నా మ్యాచ్ ఆడమన్న ఓనర్**

**ప్రైవేట్ ఫ్లైట్ పంపిస్తానంటూ నమ్మలేని ఆఫర్ ఇచ్చారని వెల్లడి**

**ఆరోగ్యం సహకరించకపోవడంతో ఆ ప్రతిపాదన తిరస్కరించినట్టు వెల్లడి**

**బీబీసీ పాడ్‌కాస్ట్‌లో ఈ ఆశ్చర్యకరమైన విషయాన్ని పంచుకున్న ఇంగ్లండ్ పేసర్**



**న్యూఢిల్లీ:** ఐపీఎల్ గురించి ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ మార్క్ వుడ్ ఒక సంచలన విషయాన్ని బయటపెట్టాడు. తాను తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, ఒక ఫ్రాంచైజీ యజమాని మ్యాచ్ ఆడేందుకు తనను ప్రైవేట్ విమానంలో పంపిస్తానని ఆఫర్ చేశాడని వెల్లడించాడు. ఇటీవల బీబీసీకి చెందిన 'స్ట్రాటజిక్ టైమౌట్' అనే పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ వుడ్ ఈ ఆశ్చర్యకరమైన అనుభవాన్ని పంచుకున్నాడు.

ఒక ఐపీఎల్ సీజన్‌లో ఐదు మ్యాచ్‌ల తర్వాత తనకు తీవ్రమైన జ్వరం వచ్చిందని, కనీసం మంచం మీద నుంచి లేవలేని స్థితిలో ఉన్నానని మార్క్ వుడ్ తెలిపాడు. "ప్రతి అరగంటకు ఒకసారి డాక్టర్ నా గదికి వచ్చి ఆరోగ్యాన్ని పర్యవేక్షించేవారు. ఆ సమయంలో ఫ్రాంచైజీ యజమాని ఫోన్ చేసి 'ఎలా ఉంది? ఆడేందుకు సిద్ధంగా ఉన్నావా?' అని అడిగారు. నేను ఏమీ తినలేదని, తాగలేదని, మంచం మీద నుంచి లేవలేకపోతున్నానని చెప్పాను. దానికి ఆయన, 'మరో డాక్టర్‌ను పిలిపిద్దాం, అన్నీ చూసుకుందాం' అన్నారు" అని వుడ్ వివరించాడు.

ఆ మరుసటి రోజు యజమాని మళ్లీ ఫోన్ చేసి, "నేను ఒక ప్రైవేట్ విమానం పంపిస్తాను. నువ్వు అందులో వచ్చి మ్యాచ్ ఆడు. ఆ తర్వాత వెంటనే అదే విమానంలో నిన్ను తిరిగి నీ బెడ్ దగ్గరికి పంపిస్తాను" అని చెప్పినట్టు వుడ్ వెల్లడించాడు. ఆ ప్రతిపాదనకు తాను కూడా కాసేపు టెంప్ట్ అయ్యానని, తన తండ్రితో కూడా చర్చించానని, కానీ చివరికి ఆరోగ్యం దృష్ట్యా ఆ ఆఫర్‌ను తిరస్కరించానని చెప్పాడు. అయితే, ఆ ఫ్రాంచైజీ యజమాని ఎవరనే విషయాన్ని మాత్రం వుడ్ బయటపెట్టలేదు.

మార్క్ వుడ్ తన ఐపీఎల్ కెరీర్‌లో 2018లో చెన్నై సూపర్ కింగ్స్, 2023లో లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. లక్నో తరపున కేవలం 4 మ్యాచ్‌లలోనే 11 వికెట్లు పడగొట్టి అద్భుత ప్రదర్శన చేశాడు.

## స్వదేశానికి ఆర్సీబీ ఓపెనర్..

**న్యూఢిల్లీ:** పంతొమ్మిదో సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరువైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకీలక బ్యాటర్ సేవల్ని కోల్పోయింది. ధనాధన్ ఆటతో శుభారంభాలు ఇచ్చే ఓపెనర్ ఫిల్ సాల్ట్ అనూహ్యంగా స్వదేశానికి పయనమయ్యాడు. వరసగా మూడు మ్యాచ్‌లకు దూరమైన సాల్ట్ గాయంతో బాధ పడుతుండడమే అందుకు కారణం. మెరుగైన చికిత్స కోసం ఈ డాషింగ్ బ్యాటర్ ఇంగ్లండ్‌కు వెళ్లాడు. దాంతో.. అతడు తిరిగి ఎప్పుడు ఆర్సీబీ స్క్వాడ్‌లో కలుస్తాడు? అనేది తెలియడం లేదు.

టాపార్డర్‌లో దంచికొడుతూ ఆర్సీబీ విజయాల్లో కీలకమైన ఫిల్ సాల్ట్ ఐపీఎల్‌కు దూరమయ్యాడు. వేలి గాయంతో బాధ పడుతున్న సాల్ట్ స్వదేశం వెళ్లాడు. అక్కడ స్కానింగ్ పరీక్షలు చేయించుకొని కోలుకున్నాక తిరిగొచ్చే అవకాశముంది. ఏప్రిల్ 18న ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ అనంతరం సాల్ట్ మైదానంలోకి దిగలేదు. దాంతో.. సాల్ట్‌కు ఏమైంది? అని అభిమానులు ఆందోళన చెందారు. వారు భయపడినట్టే ఈ విధ్వంసక ప్లేయర్ సీజన్ మధ్యలోనే స్వదేశం బాట పట్టాడు.



### ఓపెనర్‌గా బెథెల్

సాల్ట్ గైర్హాజరీలో విరాట్ కోహ్లీ జతగా కుర్రాడు జాకబ్ బెథెల్ ఇన్నింగ్స్ ఆరంభించడం ఖాయమైనట్టే. దూకుడైన ఆటతో ప్రత్యర్థి బౌలర్లను భయపెట్టే సాల్ట్ అందుబాటులో లేకపోవడంతో చురుకైన ఫీల్డర్‌ను కూడా బెంగళూరు కోల్పోయింది. 18వ సీజన్‌లో ఆర్సీబీ ఛాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించిన సాల్ట్.. 19వ ఎడిషన్‌లోనూ దంచేశాడు. కేవలం ఆరు ఇన్నింగ్స్‌ల్లోనే 168.33 స్ట్రయిక్ రేటుతో 202 రన్స్ సాధించాడు. ప్రస్తుతం రెండో స్థానంలో కొనసాగుతున్న ఆర్సీబీ మే 7న లక్నో సూపర్ జెయింట్స్‌ను ఢీ కొట్టనుంది.

## లీగ్ దశ ముగుస్తున్నా ధోనీ జాడేది..

### చెన్నై ఎదురుచూపులు ఫలించేనా..!



న్యూఢిల్లీ: ఐపీఎల్ ప్రతి సీజన్‌లో అభిమానులకు పిచ్చెక్కించే ఎంఎస్ ధోనీ పంతొమ్మిదో సీజన్‌లో ఇంకా అడుగే పెట్టలేదు. లీగ్ దశ ముగింపు దశకు చేరుకున్నా తాలా ఆటను ఫ్యాన్స్ మిస్సవుతున్నారు. ఆరంభ సీజన్ నుంచి వికెట్ల వెనకాల కుర్రాడిలా కదులుతూ.. ఫినిషర్‌గా సీఎస్కే విజయాల్లో కీలకమైన ధోనీ 19వ ఎడిషన్‌లో ఒక్క మ్యాచ్ ఆడలేదు. ఇదుగో వస్తుండు.. అదుగో వస్తుండు అనే మాటలు వినిపిస్తున్నా.. ఈ మాజీ కెప్టెన్ ఎంట్రీపై సీఎస్కే యాజమాన్యం స్పష్టమైన ప్రకటన చేయడం లేదు.

చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన ధోనీ పంతొమ్మిదో సీజన్‌లో ఆడడంపై నెలకొన్ని అనిశ్చితికి తెరపడడం లేదు. మొన్నటికి మొన్న జట్టుతో పాటు హైదరాబాద్ వచ్చినా అతడు ఆడలేదు. రెండు రోజుల క్రితం ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు నెట్స్‌లో రోహిత్ శర్మను కలిసిన ధోనీ.. తుది జట్టులో ఉంటాడని అందరూ అనుకున్నారు.

కానీ, ఆశ్చర్యంగా.. ఎల్ క్లాసికో మ్యాచ్‌కు ధోనీ, హిట్‌మ్యాన్ వరసగా రెండోసారి దూరమయ్యారు. మే 5న ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ కోసం జట్టంతా ఢిల్లీ వెళ్లగా ధోనీ చెన్నైలోనే ఉండిపోవడం అతడి రాక మరింత ఆలస్యం కానుందనే వార్తలకు బలం చేకూర్చుతోంది.

**వయసూ కారణమే..!**

పంతొమ్మిదో సీజన్ ముందు గాయపడిన ధోనీ.. కాలి పిక్క గాయం నుంచి కోలుకుంటున్నాడు. పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించకపోవడంతోనే ఐపీఎల్ ఆడడం లేదని సమాచారం. వయసు 44 ఏళ్లు కావడంతో ధోనీ ఫిట్‌గా మారేందుకు మరికొంత సమయం పట్టనుంది. దాంతో.. చెన్నైలోనే తాలా పునరావాస కేంద్రంలో ఫిట్‌నెస్ మెరుగుపరుచుకుంటున్నాడు.

ఈ నేపథ్యంలో.. ధోనీ ఏదో ఒక దశలో అందుబాటులో ఉంటాడు అని క్రిక్‌బజ్ కథనం పేర్కొంది. పెద్దన్నలాంటి మహీ భాయ్ గైర్హాజరీలో రుతురాజ్ గైక్వాడ్ ఆరంభంలో తడబడినా ఎట్టకేలకు ట్రాక్‌లో పడ్డాడు. ఓపెనర్ శాంసన్.. మిడిలార్డర్‌లో ఉర్విల్, కార్తిక్ శర్మ.. పేసర్ అన్షుల్ కంబోజ్‌లు రాణిస్తుండగా చెన్నై నాలుగో విజయంతో ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది.

MOVIE TIME

# కల్కి-2 షూటింగ్‌లో ప్రభాస్ చేరిక



**టాకీస్:** ప్రభాస్ అభిమానులతో, సైన్స్ ఫిక్షన్ జోనర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి 'కల్కి 2898 -2' ప్రాంచైజీ. ఇప్పటికే ఫస్ట్ పార్ట్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రభాస్-నాగ్ అశ్విన్ టీం ఇక సీక్వెల్‌తో ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇప్పటికే అమితాబ్ బచ్చన్ షూట్‌లో పాల్గొన్నట్టు ఆసక్తికర అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. తాజాగా మరో ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. హీరో ప్రభాస్ కల్కి సీక్వెల్ షూట్‌లో జాయిన్ అయ్యాడట. ఎక్కువగా నైట్ షూట్స్ ఉండనుండగా.. కొన్ని రోజులపాటు ఈ షెడ్యూల్‌లో పాల్గొనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రభాస్ షూట్‌కు సంబంధించి మేకర్స్ ఏమైనా అప్‌డేట్స్ అందిస్తారేమో చూడాలి. కాగా ఫస్ట్ పార్ట్‌లో దీపికా పదుకొనే పోషించిన సుమతి పాత్ర కోసం సీక్వెల్‌లో ఇంకా ఏ నటిని ÷నైల్ చేయలేదు మేకర్స్. కమల్ హాసన్‌తోపాటు పలువురు కీలక నటీనటులు సీక్వెల్‌లో కనిపించబోతున్నట్టు తెలుస్తుండగా.. మేకర్స్ నుంచి అప్‌డేట్ రావాల్సి ఉంది. భారీ విజువల్ వండర్‌గా మారిన 'కల్కి'లో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి లీడ్‌యాక్టర్లు నటించడంతో ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. భారీ విఎఫ్ఎక్స్, యూనిక్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఫస్ట్ పార్ట్‌ను తెరకెక్కించిన వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ ఈ చిత్రాన్నినిర్మించనున్నారు.

# విశ్వంభరలో త్రిష లుక్ విడుదల






**టాకీస్:** మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ ఎపిక్ 'విశ్వంభర' సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా నటి త్రిష కృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఆమె క్యారెక్టర్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ పోస్టర్‌లో త్రిష ట్రెడిషనల్ లుక్‌లో డివైన్ ఔరాతో కనిపిస్తూ ఆకట్టుకుంది. అయితే ఇది కేవలం గ్లామర్ పాత్ర మాత్రమే కాదని, కథలో కీలక పాత్ర పోషించబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, త్రిష పోషిస్తున్న 'అవని' పాత్ర సినిమా కథలో కీలక మలుపులు తీసుకువచ్చే ప్రధాన అంశంగా ఉండనుంది. ముఖ్యంగా ఈ పాత్ర చుట్టూనే సినిమా నెరేషన్ తిరిగే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు త్రిష చేసిన పాత్రలతో పోలిస్తే, ఈ పాత్రలో ఎక్కువ ఎమోషనల్ వెయిట్, డెప్త్ ఉండబోతుందని తెలుస్తోంది. కేవలం స్క్రీన్ ప్రెజెన్స్‌కే పరిమితం కాకుండా, కథను ముందుకు నడిపించే డ్రైవింగ్ ఫోర్స్‌గా అవని పాత్ర ఉండటం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గత కొన్నేళ్లుగా సెలెక్టివ్ ప్రాజెక్ట్స్‌తో ముందుకు సాగుతున్న త్రిషకు 'విశ్వంభర' ఒక స్టాంగ్ కంబ్యాక్‌గా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాలో పవర్‌ఫుల్ పాత్ర దక్కడం ఆమె కెరీర్‌కు మరో మైలురాయిగా మారవచ్చని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మెగాస్టార్ చిరంజీవి-త్రిష కాంబినేషన్ కూడా ఈ సినిమాకు మరో ప్రధాన హైలైట్. గతంలో వీరిద్దరి మధ్య ఉన్న ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఇప్పుడు సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో వారి పాత్రలు ఎలా మలచబడ్డాయో అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రానికి దర్శకుడు వశిష్ట విజువల్ ట్రీట్ ఇవ్వడానికి భారీ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. హాలీవుడ్ స్థాయి వీఎఫ్ఎక్స్ స్టూడియోలు ఈ ప్రాజెక్ట్‌పై పనిచేస్తున్నాయని సమాచారం. దీంతో 'విశ్వంభర' విజువల్‌గా కూడా అద్భుతంగా ఉండనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో వేగంగా కొనసాగుతోంది. యువీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం టాలీవుడ్‌లో నెవర్ బిఫోర్ అనిపించే స్థాయిలో ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో రూపొందుతోంది. మేకర్స్ త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించే అవకాశముంది.

# సొంత కథతో సిద్ధం అవుతున్న రామ్



**టాకీస్:** దేవదాసుతో వెండితెరకు పరిచయమైన రామ్ తన ఎనర్జీతో, డ్యాన్స్‌తో, యాక్టింగ్‌తో టాలీవుడ్‌ను ఊపేశాడు. లవర్ బాయ్‌గా అమ్మాయిల మనసు గెలిచిన రామ్, ఇస్మార్ట్ శంకర్ తో మాస్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. కానీ, గడిచిన కొంతకాలంగా రామ్ కెరీర్ ఒక విచిత్రమైన సందిగ్ధంలో పడింది. వరుస ప్లాపులు.. అంచనాలు తప్పిన లెక్కలు. ఇప్పుడు వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు రామ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ నగర్ టాక్. రామ్ కెరీర్‌ను ఒకసారి గమనిస్తే.. అటు క్లాస్ సినిమాలతో పాటు, మాస్ సినిమాలతోనూ సత్తా చాటుకున్నారు. ఇక కరోనా కు ముందు వచ్చిన ఇస్మార్ట్ శంకర్ రామ్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ మైల్‌స్టోన్‌గా నిలిచింది. పూరీ జగన్నాథ్ మార్క్ మేనరిజమ్స్‌తో రామ్ ఊరమాస్ అవతారంలో అదరగొట్టాడు. కానీ ఆ తర్వాత వచ్చిన రెడ్, ది వారియర్, స్కంద, చివరకు డబుల్ ఇస్మార్ట్ కూడా ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయలేకపోయాయి. రీసెంట్ మూవీ ఆంధ్రా కింగ్ కథ పరంగా బాగుందని ప్రశంసలు దక్కించుకున్నా, కమర్షియల్‌గా రామ్‌కు కావాల్సిన పెద్ద బ్రేక్ ఇవ్వలేకపోయింది. దీంతో రామ్ తన కెరీర్ పట్ల పూర్తిస్థాయి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఒక హీరో వరుస ప్లాపుల్లో ఉంటే కొత్త దర్శకుల కోసం వెతుకుతారు. కానీ రామ్ ఆలోచన డిఫరెంట్‌గా ఉంది. తన బలాలు ఏంటి? బలహీనతలు ఏంటి? అనేది ఒక నటుడిగా తనకన్నా బాగా ఇంకెవరికి తెలుస్తుంది అనుకున్నాడట. అందుకే తన తదుపరి సినిమాకు తానే కథను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. మొదట కథ ఇచ్చి వేరే దర్శకుడితో చేయిద్దాం అనుకున్నా, చివరి నిమిషంలో మనసు మార్చుకుని మెగాఫోన్ పట్టాలని డిసైడ్ అయ్యాడట. సినిమాల ఎంపికలోనూ, మేకింగ్ ప్రాసెస్‌లోనూ రామ్ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. ఇప్పుడు అదే అనుభవంతో తన సొంత బ్యానర్ స్రవంతి మూవీస్ లో ఈ భారీ ప్రాజెక్టును తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో అడవి శేష్, విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ వంటి యంగ్ హీరోస్ తమ సొంత కథలతో సక్సెస్ అవుతున్నారు. ఇప్పుడు రామ్ కూడా అదే బాటలో ప్రయాణించి తన ఫేట్‌ను మార్చుకోవాలని చూస్తున్నారు.

# జైహనుమాన్‌లో అక్షయ్ ఖన్నా ?




**టాకీస్:** టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్‌ను హాలీవుడ్ రేంజ్‌లో విస్తరిస్తున్నారు. ప్రస్తుతం అందరి కళ్లు ఆయన ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న 'జై హనుమాన్'పైనే ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ సినిమాలో ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్‌కు సంబంధించి ఇప్పుడు ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సీనియర్ నటుడు అక్షయ్ ఖన్నా నటనకు ఫిదా అయిన ప్రశాంత్ వర్మ, ఆయనను 'జై హనుమాన్' ప్రాజెక్టులోకి కూడా ఆహ్వానించినట్లు సమాచారం. ఇప్పటికే ప్రశాంత్ వర్మ యూనివర్స్‌లోని 'మహాకాళి' చిత్రంలో అక్షయ్ ఖన్నా 'శుక్రాచార్యుడి' గా కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. అక్షయ్ ఖన్నా పోషించబోయే పాత్రపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 'మహాకాళి'లో ఆయన చేస్తున్న శుక్రాచార్యుడి పాత్రకు, 'జై హనుమాన్'లోని పాత్రకు ఏమైనా లింక్ ఉంటుందా? లేక ఇది సరికొత్త పాత్రనా? అన్నది మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రశాంత్ వర్మ తన యూనివర్స్‌లోని పాత్రలను ఒకదానితో ఒకటి అనుసంధానించడంలో దిట్ట కాబట్టి, అక్షయ్ ఖన్నా ఎంట్రీ ఈ సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్తోంది. కేవలం బాలీవుడ్ మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకొనే కాకుండా, పాత్రకు ఉన్న వెయిటేజ్ కారణంగానే ఆయనను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది.

# ఆదిత్యరాయ్‌తో డేటింగ్‌లో సుతారియా

టాకీస్: బాలీవుడ్ లో ఇప్పుడు సినిమాల కంటే స్టార్ల వ్యక్తిగత జీవితాల చుట్టూనే ఎక్కువగా వార్తలు నడుస్తున్నాయి. మరీ ముఖ్యంగా హీరోహీరోయిన్ల డేటింగ్‌కు సంబంధించి, ఏ చిన్న టాపిక్ వచ్చినా.. అది సెన్సేషన్‌గా మారుతోంది. గతంలో ఇలాంటి డేటింగ్ వ్యవహారాల అనంతరం సెలబ్రిటీలు కొందరు మ్యారేజ్ చేసుకున్న వారు కూడా ఉన్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఇలాంటి విషయాలు కామన్‌గా మారిపోరాయి. ఇప్పడీ కామన్ పాయింట్‌లోకి మరో కొత్త జంట వచ్చి చేరారు. 'ఆషికీ2', 'ఓకే జాను' చిత్రాల ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్.. 'తడప్', 'హీరోపంతి 2' ఫేమ్ తారా సుతారియా డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియా సర్కిల్స్‌లో వార్తలు సెన్సేషన్‌గా మారాయి. బాలీవుడ్‌లోని ప్రధాన మీడియా సంస్థలు వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని అధికారికంగా ధృవీకరించడంతో.. సోషల్ మీడియాలో వారిద్దరి గురించే డిస్కషన్ నడుస్తోంది. ఇటీవల జరిగిన పలు సినీ వేడుకలు, ప్రైవేట్ పార్టీల్లో వీరిద్దరూ జంటగా కనిపించడంతో అభిమానులకు ముందే అనుమానం వచ్చింది. కొన్నిరోజులుగా వీరి రిలేషన్‌పై వార్తలైతే వినిపిస్తున్నాయి కానీ, అధికారికంగా ఎక్కడా రివీల్ కాలేదు. ఇప్పుడు ప్రధాన మీడియా సంస్థలే కన్ఫర్మ్ చేయడంతో.. ఇద్దరి మధ్య రిలేషన్ నిజమే అనేలా ఫ్యాన్స్ కూడా ఫిక్స్ అవుతున్నారు. ఇద్దరు నటులు తమ వ్యక్తిగత విషయాలను గోప్యంగా ఉంచినప్పటికీ, వరుసగా జంటగా కనిపిస్తుండటం మాత్రం వారి మధ్య ఏదో ఉందనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. 2026 ప్రారంభంలో ముంబైలో తారా సుతారియా తన కొత్త ఇంటికి మారిన సమయంలోనూ ఈ జోడీ సందడి చేయడం విశేషం. సోషల్ మీడియాలో నెటిజన్లు వీరిని 'పవర్ కపుల్' అంటుంటే.. వీరి క్లాసిక్, సైలెంట్ పర్సనాలిటీలు ఒకరికొకరు పర్ఫెక్ట్‌గా సెట్ అవుతాయని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ చేతినిండా అవకాశాలతో బిజీ బిజీగా ఉన్నారు. యష్ 'టాక్సిక్'లో తారా సుతారియా ఓ కీలక పాత్రను పోషిస్తోన్న విషయం తెలిసిందే.



# నన్ను పెళ్లి చేసుకుంటావా అని శ్రీదేవి అడిగింది: రాజశేఖర్

**టాకీస్:** టాలీవుడ్ సీనియర్ నటుడు రాజశేఖర్ తన వివాహ బంధం వెనుక ఉన్న తెలియని కోణాలను తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. కెరీర్ ప్రారంభంలో అగ్ర కథానాయిక శ్రీదేవి తనను పెళ్లి చేసుకోవాలని కోరినట్లు ఆయన సంచలన విషయాన్ని వెల్లడించారు. అయితే, అప్పట్లో తమ కుటుంబంలో కుల కట్టుబాట్లు ఎక్కువగా ఉండటంతో సొంత కులం అమ్మాయినే చేసుకోవాలని తనపై తీవ్ర ఒత్తిడి ఉండేదని రాజశేఖర్ గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలో తన మనసులోని మాటను నటి జీవిత వద్ద ప్రస్తావించగా, ఆమె ఇచ్చిన సమాధానం తనను కదిలించిందని చెప్పారు.

"నీకు ఇష్టమైన వ్యక్తిని పెళ్లి చేసుకో.. కానీ నేను మాత్రం జీవితాంతం ఒంటరిగానే ఉండిపోతాను" అని జీవిత చెప్పిందని... దీంతో, ఆమెపై గౌరవం మరింత పెరిగిందని తెలిపారు. ఆ తర్వాత అన్ని అడ్డంకులను అధిగమించి జీవితను రాజశేఖర్ జీవిత భాగస్వామిగా చేసుకున్నారు. దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ ఈ జంట టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ సెలబ్రిటీ కపుల్‌గా కొనసాగుతుండటం విశేషం.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.